జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్


ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :121 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 30 జనవరి 2026

విలేకరులు కావలెను


తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



2వ..

## ఛత్తీస్‌గఢ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోల మృతి



# చేనేతలకు ప్రభుత్వం శుభవార్త

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికారం లో ఉన్న కూటమి ప్రభుత్వం నేతన్నలకు శుభవార్త చెప్పింది. చేనేత మగ్గాలకు ఉచిత కరెంట్ సరఫరా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. హ్యాండ్లూమ్ మగ్గానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించనుంది. ఈ పథకం కింద 93 వేల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. మర మగ్గానికి 500 యూనిట్ల ఉచిత కరెంట్ అందించనుంది. దీని ద్వారా 10,534 కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. చేనేత మగ్గాలకు ఉచిత కరెంట్ అమలుపై మంత్రి సవిత మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చేనేతలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పామని, ఇప్పుడు అమలు చేస్తున్నామని ఆమె అన్నారు. పథకం ద్వారా చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు ఆర్థికంగా ఊరట కలుగుతుందని చెప్పారు. మగ్గానికి 200 యూనిట్ల చొప్పున నెలకు దాదాపు రూ.720 చొప్పున.. ఏడాదికి రూ.8,640 ఆదా అవుతుందని వెల్లడించారు. నేతన్నలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్న హామీని కూడా అమలు చేస్తామని అన్నారు.

## ఉచిత కరెంట్ సరఫరాకు అంగీకారం

## ఎప్రిల్ ఉ నుంచి ఉచిత విద్యుత్ సరఫరాకు హామీ



2వ..

# ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర

గతంలో అధికారం ఇస్తే ఏం చేశావు
రుషికొండను బోడిగుండు చేశావు
మద్య నిషేధం పేరుతో ఏరులై పారించావ్
వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటనపై మండిపడ్డ షర్మిల

మద్యం మాఫీ అన్న వ్యక్తి... మద్యాన్ని ఏరులై పారించి, నకిలీ మద్యంతో రూ.కోట్లు గడించారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రిషికొండ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి గుండు అయ్యింది. జగన్‌కు అధికారం ఇస్తే.. ప్రజలకు ఏం చేశారు.



2వ..

# పొగాకుపై అధిక పన్నులతో రైతులకు నష్టం

వైసిపి అధినేత జగన్‌కు రైతుల వినతిపత్రం



2వ..

## ఒడిదుడుకుల మధ్య సూచీలు

చివర్లో 800 పాయింటల లాభంతో ముగింపు



2వ..

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే
ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

# జగన్ హయాంలో

## ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ



విజయవాడ: జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్టాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.



## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి

అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లు పరిశీలించిన అనిత

అనకాపల్లి: రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో.. విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు. అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్లలోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.



# హ్యాకర్లపై వేధింపులు తగవు

విజయవాడ: మున్సిపల్ అధికార్ల, పోలీస్‌ల వేధింపులు ఆపాలని,అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలను మంజూరు చేయాలని, హాకర్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వ్యాపార కూడళ్ళలో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి అన్నారు. .కాశీనాథ్ మాట్లాడుతూ హకర్స్ మరియు తోపుడు బండ్లు మీద వ్యాపారం చేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని, పోలీస్, మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు,ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి.కావున ఈ సమ్మెలో చిరువ్యాపారాలు చేసుకునే హాకర్లందరూ వ్యాపారం బంద్ చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమ్మె రోజు జరిగే ప్రదర్శన సభలను జయప్రదం చేయాలని హాకర్స్ / తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) పిలుపునిస్తున్నది. కేంద్రంలోని మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తుంది. కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల్ని కట్టు బానిసలుగా చేస్తుంది.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వంటి ప్రజలకు నష్టం చేసే అనేక విధానాలను అమలు చేసి దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసింది. దీనితో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న హాకర్ల పరిస్థితి మరింత దిగజారి కుటుంబాలను నడుపుకోవడం కూడా కష్టంగా మారింది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ నగరంలో చిరువ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న హాకర్లు వేలాది మంది ఉన్నారు. వీరంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వం ఉపాధి చూపించకపోయినా.ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. హాకర్లు బట్టలు, పండ్లు, పూలు, తినుబండారాలు, కూరగాయలు. ఆకుకూరలు, ఎ÷-లాస్టిక్, ఫ్యాన్సీ సామాన్లు, నిత్యావసర సరుకులను రోడ్సైడ్ ఫుట్పాత్ల మీద, మార్కెట్ల కూడళ్ళలో, తోపుడుబండ్లు, సైకిళ్ళు, ఎ÷-లాట్ఫారం రిక్షాల ద్వారా ఇంటింటా తిరుగుతూ అమ్ముతుంటారు. వీరి ఉపాధిని దెబ్బతీసి నోటి దగ్గర కూడును లాగేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మున్సివల్, అధికారులు, పోలీసుల వేధింపులు పెరిగాయి.ట్రాఫిక్ కు ఇబ్బందనే పేరుతో తొలగిస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# అంతరాయం లేకుండా రాష్ట్రంతో విద్యుత్ సరఫరా



హైదరాబాద్: రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రాజెక్టుల అమలులో నిర్ణీత కాలపరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన, వైద్య ఆరోగ్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, మైన్స్, టిజిఐఐసి, భారత ఫ్యూచర్ సిటీ , ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తదితర శాఖల పనితీరుపై విభాగాల వారీగా గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, టిజి ట్రాన్స్‌కో, టిజి జెన్‌కో, టిజి ఎస్‌పిడిసిఎల్, టిజి ఎన్‌పిడిసిఎల్ విభాగాలలో కొనసాగుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతి, అలాగే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంలో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా వివిధ డిస్కంలలో అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిపై సి.ఎస్ కు వివరించారు. ఇ-గవర్నెన్స్, తదితర అంశాలు, అండర్ గ్రౌండ్ కేబులింగ్, విజన్ 2047 లక్ష్యాలు, గ్రేటర్ హైదరాబాద్ భవిష్యత్ విద్యుత్ అవసరాల మేరకు ప్రతిపాదించిన చంద్రవెల్లి, రాయదుర్గం, షాద్ నగర్, పరిగి లో విద్యుత్ సబ్ స్టేషన్ల పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ÷ూష్ట్రంలో వరంగల్, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, న్యూ ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రి విస్తరణ పలు ప్రాంతాలలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల పురోగతి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, వైద్య సదుపాయాల లభ్యత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల సరఫరా, వైద్య శాఖలో నర్సింగ్, వైద్యుల నియమకాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఇహెచ్ఎస్ పథకం, వైద్య పరికరాల సరఫరా తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సి.ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సి.ఎస్, లక్ష్యాల సాధనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. మాతా?శిశు ఆరోగ్యం, సంక్రమణ రోగాల నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆసుపత్రుల్లో పరిశుభ్రత, రోగులకు సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జి.హెచ్.యం.సి పరిధిలో చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, వరంగల్ ఆసుపత్రుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నూతన ఆసుపత్రుల అవసరాలకు మేరకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఐటీఈ / సీ శాఖలో ప్రస్తుత కార్యకలాపాలు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ పెట్టుబడుల ఆకర్షణ, స్టార్టప్ ఎకోసిస్టం అభివృద్ధి, ఈ-గవర్నెన్స్ సేవల విస్తరణ, సైబర్ సెక్యూరిటీ, రాష్ట్రంలో ఉన్న 12,751 గ్రామ పంచాయతీలలో ట్గి÷బైర్ విస్తరణ పై సమీక్ష చేశారు. రాష్ట్రాన్ని ఐటీ రంగంలో మరింత పోటీగా నిలిపే దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఐటీ సేవలను ప్రజలకు సులబతరంగా అందించేందుకు ఒక చిఠజీబిబం÷ఔ రూపొందించాలని, మీసేవ కేంద్రాలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనంత మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ట్గ్గి÷బైర్ విస్తరణకు తగు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మైన్స్ శాఖలో ఇసుక సరఫరా పై సాండ్ రీచ్ లలో ఏర్పాటు చేసిన సి.సి.టివీల ఏర్పాటు, ఇటీవల కాలంలో చేపట్టిన సంస్కరణలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు. భారత ఫ్యూచర్ సిటీ, టిజి ఐఐసి చేపట్టిన పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ విభాగాలలో చేపట్టిన ప్రాజెక్టలపై సి.ఎస్ సమీక్షించారు. గత మూడు రోజులుగా ఇప్పటి వరకు (13) విభాగాలను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. రాబోయే రెండు రోజులలో మిగతా విభాగాల సమీక్షకు సిద్ధమవుతున్నారు.

# అదృష్టంతో విజయం వరించదు



హైదరాబాద్: విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు.

# పొగాకుపై అధిక పన్నులతో రైతులకు నష్టం

అమరావతి: కేంద్ర ప్రభుత్వం వర్జీనియా పొగాకు, సిగరెట్లపై విధించిన అధిక ఎక్సైజ్ డ్యూటీ, జీఎస్‌టి పెంపుతో తీవ్రంగా నష్టపోతున్నామని వర్జీనియా పొగాకు రైతులు తెలిపారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం వైసిపి అధినేత వైఎస్ జగన్‌కు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన పొగాకు రైతులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. కేంద్రం విధించిన జీఎస్‌టితో పొగాకు డిమాండ్ తగ్గి, ధరలు పడిపోతాయని, కొనుగోళ్లు తగ్గి, తమ జీవనోపాధి దెబ్బ తింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అనేక జిల్లాల్లో ఇప్పటికే పొగాకు రైతులు నిరసనలు చేపడుతూ పన్నుల తగ్గింపు కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారని జగన్‌కు వివరించారు. దీనిపై జగన్ మాట్లాడుతూ.. పొగాకు రైతులు ఎదుర్కొనే ఆర్థిక సంక్షోభాన్ని, దుస్థితిని కేంద్రం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో వైసిపి ఎంపిలు ఈ అంశాన్ని లేవనెత్తుతారని తెలిపారు. జగన్‌ను కలిసిన వారిలో చింతలపూడి వైసిపి ఇన్‌ఛార్జి కంభం విజయరాజు, పార్లమెంటు ఇన్‌ఛార్జి జెట్టి గుర్నాథరావు, వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షులు సత్రం వెంకట్రావు, నాయకులు సతీష్, సత్యనారాయణ, వీర్రాజు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్‌కు నోటీసులు కక్షసాధింపు చర్య

హైదరాబాద్: విచారణల పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని కేటీఆర్ వెల్లడించారు. ఇది విచారణ కాదు.. ఇది ప్రతీకారం. ఇది న్యాయం కాదు.. ఇది రాజకీయ దురుద్దేశం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను బీఆర్‌ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది.'చావు నోట్లో తలబెట్టి.. కేసీఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం' అని కేటీఆర్ అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు.. ప్రజల తీర్పుతోనే రాస్తారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడానికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు.

# ఒడిదుడుకుల మధ్య సూచీలు

**చివర్లో 800 పాయింటల లాభంతో ముగింపు**



న్యూఢిల్లీ, గత రెండ్రోజులుగా లాభపడుతూ వస్తున్న దేశీయ సూచీలు గురువారం ఉదయం నష్టాల బాటలో సాగాయి. ఒక దశలో భారీగా నష్టపోయాయి. అయితే చివర్లో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో అనూహ్యంగా పుంజుకున్నాయి. ఇంట్రాడే కనిష్టంతో పోల్చుకుంటే 800 పాయింట్లకు పైగా లాభపడ్డాయి. చాలా రోజుల తర్వాత విదేశీ మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, మెటల్ ఇండెక్స్ లాభాలను ఆర్జించడంతో సూచీలు కోలుకున్నాయి. దీంతో సెనెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి . గత సెషన్ ముగింపు (82,344)తో పోల్చుకుంటే గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ మధ్యాహ్నం వరకు నష్టాల్లోనే చలించింది. ఒక దశలో దాదాపు 600 పాయింట్లు కోల్పోయి 81, 707 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 221 పాయింట్ల లాభంతో 82,566 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 76 పాయింట్ల లాభంతో 25,418 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఏబీబీ ఇండియా, నాల్కో, ఆయిల్ ఇండియా, టాటా స్టీల్, అదానీ గ్రీన్ ఎనర్జీ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. కేపీఐటీ టెక్నాలజీస్, కెనరా బ్యాంక్, సోలార్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 359 పాయింట్లు ఆర్జించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 102 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.95గా ఉంది.

# జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి



అనకాపల్లి: దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళు ్ల, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది.

# ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర

విజయవాడ:జగన్ పాదయాత్ర ఇప్పుడు ఎందుకు... అధికారం కోసమే కదా అని కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. అధికారం ఇస్తే.. జగన్ ఏం చేశారని ప్రశ్నించారు.

ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై వైఎస్ షర్మిల స్పందించారు. వైఎస్సార్ జలయజ్ఞం పేరుతో చేపట్టిన ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్... ఆ తర్వాత వాటిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మాట్లాడారు. మద్యం మాఫీ అన్న వ్యక్తి... మద్యాన్ని ఏరులై పారించి, నకిలీ మద్యంతో రూ.కోట్లు గడించారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రిషికొండ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి గుండు అయ్యింది. జగన్‌కు అధికారం ఇస్తే.. ప్రజలకు ఏం చేశారు. ప్రజల్లో ఉన్నారా, కనీసం వారి నాయకులకు కూడా అపాయింట్‌మెంట్ ఇచ్చారా..?. సీఎంగా అసలు జనాల్లోకి ఆయన ఎప్పుడు వచ్చారు. ఎన్నికలకు ముందు సిద్ధం సభలతో హడావుడి చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే జగన్ ఏం చేద్దామని అనుకుంటున్నారు. ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే.. ఆయనకు అధికారం ఇచ్చి చూడండి అని అబ్రహం లింకన్ అన్నారు. అధికారంలో ఉన్న జగన్ పని తీరు మనమంతా చూశాం' అని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్‌కు అధికారం సూట్ కాలేదు.. ఆయన నైజం మారాలి.. ఆయనలో మార్పు రావాలని షర్మిల అన్నారు. 'జగన్‌లో స్వార్థం తగ్గి ప్రజలకు సేవ చేసే గుణం రావాలి. అప్పటి వరకు దేవుడు కరుణించడు.. ప్రజలు కూడా ఆదరించరు. 2027 జూలైలో జగన్ పాదయాత్ర చేస్తే.. ఇప్పుడు ఎందుకు ప్రకటన చేయడం. మేము ఇప్పుడు యాత్ర చేస్తున్నాం కాబట్టి ప్రకటించాం. జగన్ ఉపాధి హామీ పథకం కోసం, కూలీల కోసం యాత్ర ఎందుకు చేయడం లేదు. మంద్రేగా కోసం మేము కూలీలకు అండగా నిలిచాం. జగన్ పాదయాత్ర ఎందుకోసం, ఎవరి కోసం.. ప్రయోజనం ఏంటో చెప్పాలి' అని వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

**కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

# హ్యాకర్లపై వేధింపులు తగవు

**వారికి రుణాలిచ్చి ఆదుకోవాలి**
**హ్యాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి**
**ఇళ్లు, ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి**
**సిఐటియు నగరశాఖ డిమాండ్**

విజయవాడ: మున్సిపల్ అధికార్ల, పోలీస్‌ల వేధింపులు ఆపాలని,అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలను మంజూరు చేయాలని, హాకర్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వ్యాపార కూడళ్లలో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి అన్నారు. .కాశీనాథ్ మాట్లాడుతూ హకర్స్ మరియు తోపుడు బండ్లు మీద వ్యాపారం చేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని, పోలీస్, మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు,ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి.కావున ఈ సమ్మెలో చిరువ్యాపారాలు చేసుకునే హాకర్లందరూ వ్యాపారం బంద్ చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమ్మె రోజు జరిగే ప్రదర్శన సభలను జయప్రదం చేయాలని హాకర్స్ / తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) పిలుపునిస్తున్నది. కేంద్రంలోని మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తుంది. కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల్ని కట్టు బానిసలుగా చేస్తుంది.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వంటి ప్రజలకు నష్టం చేసే అనేక విధానాలను అమలు చేసి దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసింది. దీనితో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న హాకర్ల పరిస్థితి మరింత దిగజారి కుటుంబాలను నడుపుకోవడం కూడా కష్టంగా మారింది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ నగరంలో చిరువ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న హాకర్లు వేలాది మంది ఉన్నారు. వీరంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వం ఉపాధి చూపించకపోయినా.ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. హాకర్లు బట్టలు, పండ్లు, పూలు, తినుబండారాలు, కూరగాయలు. ఆకుకూరలు, ఎ÷-లాస్టిక్, ఫ్యాన్సీ సామాన్లు, నిత్యావసర సరుకులను రోడ్సైడ్ ఫుట్పాత్ల మీద, మార్కెట్ల కూడళ్ళలో, తోపుడుబండ్లు, సైకిళ్ళు, ఎ÷-లాట్ఫారం రిక్షాల ద్వారా ఇంటింటా తిరుగుతూ అమ్ముతుంటారు. వీరి ఉపాధిని దెబ్బతీసి నోటి దగ్గర కూడును లాగేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మున్సివల్, అధికారులు, పోలీసుల వేధింపులు పెరిగాయి.

## ఛత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోల మృతి



రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ మరోమారు రక్తమోడింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లా దక్షిణ భాగంలోని అడవీ ప్రాంతంలో గురువారం ఉదయం 7.00గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఎకె47 రైఫిల్, 9ఎంఎం పిస్టల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు. జనవరి 3న బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పద్నాలుగు మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో సుమారు 22మంది మావోయిస్టులు మరణించారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం
జాతీయం-అంతర్జాతీయం

# రక్తదానం ప్రాణదానంతో సమానం టౌన్ సీఐ యుగంధర్ బాబు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పార్వేట తిరుణాల సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ బాబు, డాక్టర్ రామ గోపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రత్తాలు శిబిరంలో దాదాపుగా 40 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు అందజేశారు. కార్యక్రమంలో బ్లడ్ అచ్చు,మనోహర్ ఆచారి, చంద్రసేన, చిరంజీవి, శ్రీకాంత్, రమణ గ్రామ యువకులు, పాల్గొన్నారు.

# నేతాజీ గారు సంయుక్తంగా క్షేత్ర

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని మల్లెవేముల గ్రామంలో జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సతీష్ కుమార్, మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ గారు సంయుక్తంగా క్షేత్ర సందర్శనలో భాగంగా శనగ పంట నందు వేరు కుళ్ళు తెగులు మరియు ఎండు తెగులు వలన కలుగు నష్టం మరియు వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఎండు తెగులు నివారించడానికి పంట మార్పిడి చేయాలని సూచించారు. నంద్యాల 1, నంద్యాల-47 వంటి ఎండు తెగులును తట్టుకునే రకాలను ఎంచుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ ఆస్తులు రూ.20 కోట్లు.?

**విజయనగరం జిల్లా, ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయ హోంగార్డ్ శ్రీనివాసరావు ఇళ్లలో ఏసిబి అధికారులు సోదాలు చేశారు. విజెడ్ ఎమ్ గుర్ల, విశాఖలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. దాదాపు రూ.20 కోట్లు కూడ బెట్టినట్లు అధికారులు గుర్తించారు. ఏసిబి లో 15 ఏళ్లు పని చేసిన ఆయన అధికారుల రైడ్స్ గురించి ముందుగానే సమాచారమిచ్చే వారని తెలుస్తోంది. ఆయనపై అవినీతి ఫిర్యాదులు రావడంతో ఏడాది క్రితమే జిల్లా పోలీస్ కార్యాలయానికి సరెండర్ చేశారు.

# కంపు బాబోయ్ కంపు. దుర్వాసన

**ఉదయం న్యూస్ సి.బెళగల్ జనవరి 29**



మండల పరిధిలోని ఇనగండ్ల గ్రామంలో ఎస్సీ కాలనీలోనడిరోడ్డు పైనే మురుకునీరు ప్రవహిస్తుందడంతో కాలనీవాసులురాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు తమ ఇండ్లకు వెళ్లాలంటే మురికి నీరు గుండా నడిచి వెళ్లాలి. మురుగునీరు రోడ్డుపైనే నిలిచి ఉండడంతో పాటు దుర్వాసన వ్యధ జల్లుతున్నడంతో కాలనీవాసులు కంపు వాసన భరించలేమంటూ ఇలా ఎన్ని రోజులు నరకయాతన అనుభవించాలి అంటూ ఆవేదన చెందుతున్నారు. దీనంతటికీ ముఖ్య కారణం గ్రామంలో పారిశుద్ధ్య పనులు జరగకపోవడమే. ఈ మురుగునీరు రోడ్డుపై నిలిచి అపరిశుభ్రత నీటిలో దోమ లార్వా ఏర్పడి దోమ కాట్ల వలన గతంలో కాలనీవాసులు విష జ్వరాల బారిన పడిన సందర్భాలు కోకోలలు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మురికి నీరు రోడ్డుపై ప్రవహించకుండా కాలనీ ప్రజలు విష జ్వరాలు బారిన పడకుండా చూడాలని కాలనీవాసులు కోరుకున్నారు. సదరు ఘటనపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఏపీపీఎస్సీ గ్రూపు--2 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



మండల పరిధిలోని కోటపాడు గ్రామ యువకుడు పాశం వెంకట భరత్ డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగం సాధించారు.ఏపీపీఎస్సీ గ్రూపు--2 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.కోటపాడు గ్రామానికి చెందిన పాశం రామగోపాల్ పాశం ప్రమీల దంపతులకు మారుడు గతంలో వీఆర్వోగా ఉద్యోగం సాధించి ఉద్యోగ విధులు నచ్చక రిజైన్ చేసి కృషి పట్టుదలతో గ్రూపు 2 సాధించి డిప్యూటీ తాసిల్దారుగా ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. డీటీగా ఎంపిక అయిన వెంకట భరత్ సోదరుడు చిత్తూరు జిల్లా కుప్పం రూరల్ సర్కిల్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నట్లు పాశం రామగోపాల్ పేర్కొన్నారు నేడు వెంకట భరత్ డిటిగా ఉద్యోగం సాధించడం వెనుక తల్లి తండ్రి అన్న వెంకట మోహన్ వదిన మౌనికల ప్రోత్సాహం ఎంతగానో ఉన్నదని వెంకట భరత్ తెలియజేశారు. వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి వరకు చదివి ఇంటర్ మరియు బీటెక్ నంద్యాలలో పూర్తి చేసినట్లు గ్రామీణ స్థాయి విద్యార్థి ఉన్నత ఉద్యోగాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నట్టు డిప్యూటీ తాసిల్దార్ వెంకట భరత్ పేర్కొన్నారు.

# మాజీ ఎంపిటిసి పాడెను మోసిన! మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి!

**ఉత్తేజిత న్యూస్ జనవరి 29 కోడుమూరు**



కోడుమూరు పట్టణంలో మాజీ ఎంపిటీసీ డ్రైవర్ మునిస్వామి మరణించాడనే విషయాన్ని కార్యకర్తల ద్వారా సమాచారం తెలుసుకొన్న కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ కోడుమూరు పట్టణాన్ని చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం డ్రైవర్ మునిస్వామి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని మునిస్వామి పాడె ను కూడా మోశారు. మట్టిని పూడ్చే కార్యక్రమం చివరి వరకు వారి కుటుంబ సభ్యులతోనే ఉంటూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# గుంటూరు, కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

**గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్న సీఎం**

**కుప్పంలో 3 రోజుల పాటు పర్యటించనున్న ముఖ్యమంత్రి**

**పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**అమరావతి, జనవరి 29:**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరు, కుప్పంలో పర్యటించనున్నారు. శుక్రవారం గుంటూరులో పర్యటించిన అనంతరం మూడు రోజుల కుప్పం పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. గుంటూరు, కుప్పంలో చేపట్టే మూడు రోజుల పర్యటనలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్ర భవనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. నార్త్ అమెరికాలో స్థిరపడిన గుంటూరు మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు గుంటూరు మెడికల్ కాలేజీ అల్యూమిని ఆఫ్ నార్త్ అమెరికా -- జింకానా పేరుతో ఏర్పాటు చేసుకున్న సంస్థ ద్వారా రూ. 100 కోట్ల విరాళాన్ని భవన నిర్మాణం కోసం అందచేశారు. 2018లో ఈ భవనానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయనే ఈ మాతా శిశు కేంద్ర భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ మాతా శిశు కేంద్రంలో అవసరమైన మెడికల్ ఎక్విప్మెంట్, ఫర్నిచర్ సహా ఇతర సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 27 కోట్లను కేటాయించింది. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా తన సొంత నియోజకవర్గమైన కుప్పం వెళ్లనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా సుమారు రూ. 690 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శుక్రవారం మధ్యాహ్నం 02:35 గంటలకు కుప్పం చేరుకోనున్న ముఖ్యమంత్రి... తన తొలి రోజు పర్యటనలో భాగంగా రూ. 3 కోట్లతో నిర్మించిన అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రారంభించనున్నారు. అనంతరం రూ. 10 కోట్లతో నిర్మించనున్న 'లెర్నర్స్ అకామిడేషన్' ఫెసిలిటి సెంటర్... రూ. 2 కోట్లతో చేపట్టే ఓబెరాయ్ విజిటర్స్ సెంటర్కు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కుప్పంలోని స్వర్ణ నవదిశ సెంటర్లో లైబ్రరీ, కో-వర్కింగ్ స్పేస్, ఆదిత్య బిర్లా మల్టీ-స్కిల్ సెంటర్ను ప్రారంభించనున్నారు. ఏటా 350 మంది యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్ తీర్చిదిద్దారు. దీంతో పాటు... పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా కాంగుంది హెరిటేజ్ విలేజ్, బౌల్డరింగ్ పార్క్, పున్నమి రిసార్ట్లను ప్రారంభించనున్నారు. దీంట్లో భాగంగా కుప్పంలో రూ. 4 కోట్ల విలువైన సీఎస్ఆర్ నిధుల పర్యాటకాభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

**పెట్టుబడులపై ఎంఓయూలు... ఈ-సైకిళ్ల పంపిణీ**

ఇక రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి సీఎం వరుస సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బెగ్గులపల్లె పంచాయితీలో వివిధ వర్గాలకు సామాజిక భద్రత పెన్షన్లను స్వయంగా సీఎం పంపిణీ చేయనున్నారు. ఆ తర్వాత 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం శనివారం సాయంత్రం 04:00 గంటలకు 7 కొత్త పరిశ్రమలతో ఎంఓయూలు కుదుర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. వీటి ద్వారా రూ. 675.24 కోట్ల పెట్టుబడులు, సుమారు 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

రూ. 200 కోట్లతో ఎంఏఎఫ్ క్లాతింగ్, రూ. 180 కోట్ల పెట్టుబడితో న్యూట్రీ ఫీడ్స్, రూ. 137.1 కోట్ల పెట్టుబడితో ఇన్-ఫేజ్ వరల్డ్ పార్క్ వంటి సంస్థలు కుప్పం కేంద్రంగా పరిశ్రమలు స్థాపించనున్నాయి. ఇవే కాకుండా మరో నాలుగు కంపెనీలతో ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందాలు జరగనున్నాయి. ఇక కుప్పం నియోజకవర్గాన్ని 'నెట్ జీరో'గా మార్చే ప్రణాళికను ప్రారంభించడంతో పాటు, సుర్బానా జురాంగ్ రూపొందించిన కుప్పం మాస్టర్ ప్లాన్ మరియు మోడల్ బస్ స్టాండ్ డిజైన్లను సీఎం సమీక్షిస్తారు. ఇక ఆదివారం పర్యటన చివరి రోజున పార్టీ కేడర్ తో సమావేశం కానున్నారు. అలాగే కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ అడ్వైజరీ కమిటీతో సమావేశమై... నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక సమీక్ష చేపట్టనున్నారు. ఆదివారం సాయంత్రం మూడు గంటల తర్వాత ముఖ్యమంత్రి కుప్పం నుంచి అమరావతికి తిరిగి పయనం అవుతారు.

# కెరీర్ ఫెస్ట్లో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**ఉదయం న్యూస్ రుద్రవరం.**




నంద్యాల జిల్లాలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఈ రోజు నంద్యాల జిల్లా లో జిల్లా స్థాయిలో నిర్వహించిన కెరీర్ ఫెస్ట్ ఒ ఎక్స్పో కార్యక్రమంలో

రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి (2వ ప్రైజ్) సాధించడం గర్వకారణంగా నిలిచింది అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అన్నారు. జిల్లా అధికారి ఏపీసి నిత్యానంద రాజు , జి.సీ డీ.ఓ సువర్చల చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 9 వ తరగతి విద్యార్థులు కృప వర్ధన్, చరణ్ కుమార్, సలీం, భార్గవ, సంతోష్, అభిషేక్ అనే విద్యార్థులు తమ నవీన ఆలోచనలు, సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రదర్శిస్తూ జడ్జీల ప్రశంసలు అందుకుని ఈ ఘన విజయం సాధించారు. జిల్లాలోని అనేక పాఠశాలల మధ్య జరిగిన పోటీలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ,

"విద్యార్థుల విజయంలో మా ఉపాధ్యాయుల అంకితభావం, అదేవిధంగా గౌరవ జే . డీ తెహారా సుల్తానా , ఏ. ఏం. ఓ లో,జిల్లా విద్యా శాఖ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు,తల్లి తండ్రులు ,పెద్దలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ సహాయంతో విజయం సాధించింది అని అన్నారు.ఇదే మా పాఠశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం" అని తెలిపారు.ఈ విజయానికి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ, ఐటీ ట్రైనర్ హరి కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ ఘన విజయంపై పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజినీ, నాజియా మున్నిస బేగం మరియు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

# జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్ కల్యాణ్



పవన్ కల్యాణ్ తన తల్లి అంజనా దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని అరుదైన నిర్ణయం తీసుకున్నారు. గురువారం విశాఖలోని ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కును సందర్శించిన ఆయన, అక్కడ ఉన్న రెండు జిరాఫీలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఏడాది పాటు వాటి సంరక్షణ, ఆహారం , పోషణకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని వెల్లడించారు.తన కుటుంబమంతా జంతు ప్రేమికులమని, ఈ దత్తత ద్వారా సమాజంలో వన్యప్రాణి సంరక్షణ పట్ల అవగాహన కల్పించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సుమారు 650 ఎకరాల్లో విస్తరించి ఉన్న విశాఖ జూ పార్కును పవన్ కళ్యాణ్ ఆద్యంతం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎలుగుబంట్ల ఎన్ క్లోజర్ ను ప్రారంభించడంతో పాటు, బటర్ ఫ్లై పార్కులో సీతాకోక చిలుకలను విడుదల చేశారు. ఏనుగులు, పులులు, సింహాలు , ఆఫ్రికన్ చిలుకల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కంబాలకొండ ఎకో పార్కులో 50 ఎకరాల్లో అభివృద్ధి చేసిన నగరవనాన్ని ప్రారంభించారు. పర్యావరణ సమతుల్యతలో వన్యప్రాణుల పాత్ర కీలకమని,

వాటిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలని, తమకు నచ్చిన జంతువులను దత్తత తీసుకుని వన్యప్రాణి సంరక్షణలో చేయూతనివ్వాలని కోరారు. విశాఖ జూను అంతర్జాతీయ ప్రమాణాలతో మరింత అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించారు

# ఎమ్మార్పీఎస్ నాయకుడు బాల లక్ష్మన్న అకస్మాత్తుగా మృతి...

**సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండ వీరయ్య...**

**కొలిమిగుండ్ల జనవరి 29 ఉదయం న్యూస్**



కొలిమిగుండ్ల మండలంలోని బెలుము సింగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు తిమ్మక్క భర్త బాల లక్ష్మన్న గురువారం నాడు అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండ వీరయ్య మాదిగ బాల లక్ష్మన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దండు వీరయ్య మాదిగ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకోవాలని దండ వీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీదేవి భూదేవి లను దర్శించుకున్న ఎమ్మెల్సీ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే గోవిందరెడ్డి .

**బద్వేల్, ఉదయం ప్రతినిధి**



పోరుమామిళ్ల మండలం కాలువకట్ట తిరుమలగిరిలో వేంచేసియున్న శ్రీ మదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, శ్రీ లక్ష్మీదేవి--గోదాదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ద్వాదశ (12వ) వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మ తో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపై స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య చిత్రపటాన్ని బహుమతిగా ఇచ్చారు. అలాగే పూలమాలలు శాలువాలతో దంపతులను సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని కోరుతూ భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి తులసి సురేష్, నారాయణ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సత్యనారాయణ, తిరిగేలయ్య, సుధాకర్, ఓబయ్య, సురేష్ బాబు, వరప్రసాద్, వెంకటసుబ్బయ్య ,వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారులి

# ఇచ్చిన మాట ప్రకారం ఒంటరి మహిళకు.. సీఎం ఆర్థిక సాయం.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ఒంటరి మహిళకు ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సాయాన్ని అందజేసి.. ఆ పేదరాలి కృతజ్ఞత భావాన్ని, అభిమానాన్ని చురగొన్నారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. పెండ్లిమర్రి మండలంలోని చెర్లోపల్లి గ్రామ.పంచాయతీ పరిధిలోని పగిడాల పల్లెకు చెందిన ఒంటరి మహిళ పుల్లిరుపు కొండమ్మ కు.. రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి నుండి అందిన రూ.2,00,000 ల ఆర్థిక సహాయం చెక్కును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రికి కృతజ్ఞతాభివందనలు తెలియజేసారు.గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెండ్లిమర్రి మండలంలో వ్యవసాయ పొలాలను సందర్శించిన సమయంలో.. వ్యవసాయ కూలి పని చేసుకుంటున్న పుల్లిరుపు కొండమ్మ తన ఆరోగ్య, కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి ఆర్థికంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరింది. ఆమె పరిస్థితిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఈమెకు ఇచ్చిన ఆహామీ మేరకు రూ. 2 లక్షల ను ఆమెకు మంజూరు చేశారు...

# విబి జి రామ్ జీ చట్టం వద్దు పాత చట్టం నే అమలుపరచాలి

**కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం లోని లింగాలకుంట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగయ్య ఆధ్వర్యంలో విబి జీ రామ్ జి చట్టం వద్దు పాత చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ , బద్వేల్ టౌన్ అధ్యక్షుడు నరసింహ , బద్వేల్ మండల పార్టీ సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు హరి ప్రసాద్, మహిళా నాయకురాలు సుభాన్ బీ, కాంగ్రెస్ నాయకులు జాబిర్ అలీ, శామీర్ హుస్సేన్, సిద్ధిక్ , ముబారక్ బాషా , బాబు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ వివరాలు ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా డివిజన్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా ఎన్నికల సిబ్బంది విధులను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.

చొప్పదండి నామినేషన్ కేంద్రాల పరిశీలన:చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది.

# కమనీయం.....శ్రీ సిద్దేశ్వర స్వామి లంకదాహనం.

**భక్తులను ఆకట్టుకున్న బాణల విన్యాసాలు,శబ్దాలు,వివిధ రకాల అక్రుతులు.**

**వీక్షించేందుకు హాజరైన లక్షలాది భక్త జనం.**

**రూ.4 లక్షలకు పైగా బాణాలను ఏర్పాటు చేసిన ఆలయ ధర్మకర్త రాజ పంపన్న గౌడ.**

**ముఖ్య అతిథులుగా హరైన ఎమ్మెల్యే తనయుడు బూసినే చంద్రశేఖర్.**

**హోళగుంద, ఉదయం న్యూస్:**



మండల కేంద్రంలో స్థానిక కొండ గుహలో స్వయంభువుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ అనంతరం(మరుసటి రోజు) ఆయన గురువారం స్వామి వారికి ఆలయ ధర్మకర్త హెచ్.రాజపంపన్న గౌడ,శివశంకర్ గౌడ,తనయుడు హెచ్.సిద్దార్థ గౌడ ఆధ్వర్యంలో ఉదయం నుంచి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం సాయంత్రం 6:30 గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తిని దేవాలయం వెనుక భాగంలో ఉన్న కొండ మీదుగా సాయిబన్న తాత దర్గా వద్ద నుంచి ఊరేగింపుగా ఎదురు బసవన్న దేవాలయానికి వెళ్లి తర్వాత ఉత్సవ విగ్రహాన్నీ దేవాలయం ముందు ఉన్న మంటపం వద్ద ఉంచి,మహామంగల హారతి సమర్పించిన తదనంతరం వంశపారంపర్య ఆలయ ధర్మకర్త హెచ్.రాజపంపన్న గౌడ లంకదాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి తనయుడు బూసినే చంద్రశేఖర్ హాజరయ్యారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని లంకదహన కార్యక్రమాన్ని వీక్షించారు.అప్పటి నుంచి దాదాపు రెండు గంటలకు పైగా 4 లక్షలు విలువ చేసే బాణాలను కాల్చారు.ఈ అద్భుతమైన. ..సుమధురమై....కార్యక్రమాన్ని వీక్షించేందుకు చుట్టూ పక్కల గ్రామాల నుంచే కాక కర్ణాటక,తెలంగాణ నుంచి అశేష భక్త జనం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.అలాగే జిల్లాల్లో ఎక్కడ లేనివిధంగా లంకదాహన కార్యక్రమాన్ని చెప్పాటడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు పేర్కొన్నారు.ప్రధానంగా బాణల విన్యాసాలు,వివిధ రకాల శబ్దాలు,వివిధ రకాల అకృతులు చేసే బాణాలను చూసి పేక్షకులు వావ్.....సూపర్....అన్ని సంతోషంలో మునిగిపోయారు.అలాగే జాతర ఉత్సవాల సందర్భంగా ఎద్దుల బండ లాగే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో కరడి ఆంజనేయ,డోనే పంపన్న ఎద్దులు బండ లాగి బలే అనిపించాయి.రథోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ధర్మ పోరాటం అనే నాటకానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.మరియు వీర అభిమన్యు కళగా అనే కన్నడ బయలు నాటకం అందరిని ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ వెంకట రామయ్య ఆధ్వర్యంలో ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి,ఎస్ఐ దిలీప్ కుమార్,పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఆళ్లగడ్డకు ఫుట్బాల్ క్లబ్ -ఏ పీ ఎఫ్ ఏ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



అనంతపురం ఆర్ డి టి లో ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సూపర్ కప్ లీగ్ మ్యాచ్ ల కు ముఖ్య అతిథులుగా ఇండియన్ ఫుట్బాల్ కోచ్ లు ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్, ఎంపీ,( మాజీ నెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఏలూరు ) నీలాద్రి, శేషు, చక్రవర్తి, సాయి కృష్ణ ఆర్డిటి ఈసీ మెంబర్స్ మరియు ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ సూపర్ లింక్ మ్యాచ్లకు ఆళ్లగడ్డ ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులు క్రీడాకారినులు కోచ్ సుబ్బరాయుడు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్ ఎంపీ ఆళ్లగడ్డ క్రీడాకారులను పరిచయం చేసుకొని గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారులను తీర్చిదిద్దాలని సంకల్పంతో ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి డాక్టర్ ఎం, సుజాత రెడ్డి కి అభినందనలు తెలుపుతూ క్రీడల అభివృద్ధి చెందాలి అంటే గ్రామీణ ప్రాంతాల నుండి 6 సంవత్సరాల నుండి సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయని

అత్యున్నతమైన వంటి క్రీడాకారులు కూడా తయారవుతారు . వారు దేశానికి కూడా ప్రాతినిధ్యం వహించే అవకాశాలు మెండుగా ఉంటాయని అందుకుగాను ఆళ్లగడ్డలో ఆర్ ఆర్ అకాడమీ వారికి ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలో ఆర్ ఆర్ అకాడమీ వారికి ఫుట్బాల్ క్లబ్ ను అవకాశం కల్పిస్తూ రానున్న రోజుల్లో ఆళ్లగడ్డలో రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించేందుకు అవకాశాలు ఇస్తామని కోటగిరి శ్రీధర్ తెలిపారు.

# కలియుగ దైవం ప్రసాదంలో కల్తీ నెయ్యి

**చుక్క పాలు లేకుండా రసాయనాలతో కల్తీ నెయ్యి తయారీ.**

**తేల్చి చెప్పేసిన సిట్.**

**మహా పాపమని తీవ్రంగా ఖండించిన మండల టిడిపి నాయకులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కలియుగ దైవ ప్రసాదంలో భారీగా కల్తీ నెయ్యి కుంభకోణం జరిగిందని దర్యాప్తు సంస్థ సిట్ తేల్చేసిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,తెలుగు యువత మండల అధ్యక్షులు సత్య ప్రకాష్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ తిమ్మప్ప,రాతన మైరాముడు తెలియజేశారు.గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి ప్రసాదంలో భారీగా కల్తీ నెయ్యి వ్యవహారం బయటపడిందని వారు తెలియజేశారు.ఒక్క చుక్క పాలను వినియోగించకుండా వివిధ రకాల రసాయనాలతో కల్తీ నెయ్యిని తయారుచేసి లడ్డు ప్రసాదంలో వినియోగించారని వారు గత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.దాదాపు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యి వ్యవహారం బయటపడిందని,పామాయిల్ కెమికల్ కలిపిన ద్రవం ను లడ్డు తయారీలో వినియోగించారని సిట్ స్పష్టీకరణ చేసిందని వారు తెలియజేశారు.ఆ కల్తీ నెయ్యితోనే 20 కోట్ల విలువైన లడ్డు ప్రసాదాలను తయారు చేశారని,దాదాపుగా 251 కోట్ల సొమ్మును వైసీపీ పెద్దల జేబులోకి వెళ్లాయని వారు తెలియజేశారు.వైసీపీ పెద్దలు చేసిన అక్రమాల వలన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ట దిగజారిపోయిందని వారు తెలియజేశారు.గత ప్రభుత్వంలో దేవాలయాలలో దొంగతనాలు, అర్చకులపై దాడులు,దేవాలయాల భూములను కబ్జా చేయడం పూర్తిగా పెరిగిపోయిందని వారు విమర్శించారు. రాజకీయ దుర్బుద్ధితో మత విద్వేషాలను రెచ్చగొట్టారని వారు తెలియజేశారు. ఇప్పటికైనా ఈ కల్తీ వ్యవహారంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాము,మల్లి, విశ్వనాథ్,చంద్రమోహన్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి సమావేశం





**ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి )**

జనవరి 29వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడుగారి అధ్యక్షన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనాటి సమావేశంలో మొత్తం 42 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 39 అంశాలు ఆమోదించబడగా, 2 అంశాలను వాయిదా వేయడం జరిగింది. ఒక అంశం తిరస్కరించబడింది. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడు వివరించారు. సామాన్య భక్తులకు సౌకర్యార్థం తిరుమలలోని పి.ఎ.సి - 5 తరహాలో పబ్లిక్ అమినిటీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి తీర్మానం. సా వ ూ న్య భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు శని, ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని నిర్దిష్టవేళలో కేవలం ఉదయం మరియు రాత్రి మాత్రమే కల్పించేదుకు నిర్ణయం. మిగిలిన సమయమంతా కూడా అలంకార దర్శనానికి అవకాశం కల్పించడందాత చేత శ్రీమల్లికార్జునస్వామివారి గర్భాలయంలో బంగారు తాపడంతో నూతనంగా రుద్రాక్ష మండపం ఏర్పాటుకు నిర్ణయం. శ్రీశైలంలో పర్యాటక మరియు రవాణా సౌకర్యాల అభివృద్ధి దృష్ట్యా సీప్లేన్ కార్యకలాపాల మౌలిక సదుపాయాల అభివృద్ధికిగాను ఏరోడ్రమ్ టెర్మినల్ భవన నిర్మాణానికిగాను 1.06 సెంట్ల స్థలమును కేటాయించుటకు ఆమోదము. దేవస్థానములో వివిధ అభివృద్ధి పనులకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అంచనాలు రూపొందించి తదుపరి సమావేశంలో చర్చించేందుకు నిర్ణయం ఆలయప్రాంగణములోని శ్రీస్వామివారి పాకశాలను ఆలయ సంప్రదాయరీతిలో కళాత్మకగా తీర్చిదిద్దేందుకు ఆర్నమెంటల్ పనులకు ఆమోదం.

ఆలయప్రాంగణములోని శ్రీ అమ్మవారి పాకశాలను ఆలయ సంప్రదాయరీతిలో కళాత్మకగా తీర్చిదిద్దేందుకు ఆర్నమెంటల్ పనులకు ఆమోదం. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం భక్తులరద్దీకనుగుణంగా బి.ఓ.టి ( బిల్ట్ -- ఆపరేట్ - ట్రాన్సఫర్ ) పద్దతిలో పబ్లిక్ టాయిలెట్స్ మరియు స్నానపు గదుల నిర్మాణానికి నిర్ణయం శ్రీశైలదేవస్థానం క్షేత్రపరిధిలోని శౌచాలయాలను మరియు స్నానపుగదులను రెండు సంవత్సరాల కాలపరిమితితో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారిచే నిర్వహింపజేయాలని తీర్మానించడం ఘంటామఠ పునరుద్ధరణ సమయంలో లభించిన నూతన తామ్రశాసనాల వివరణ మరియు విశ్లేషణలను గ్రంథరూపములో ముద్రించేందుకు ఆమోదం.



# దీక్షా జూనియర్ కాలేజీలో..

# ఘనంగా ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫెయిర్-2026.





**హైదరాబాద్, సుచిత్రా: ఉదయం న్యూస్**

దీక్షా జూనియర్ కాలేజీలో ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ఫెయిర్--2026 కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో
విద్యార్థులకు ఉన్నత విద్య, కొత్తగా వస్తున్న కోర్సులు, స్కాలర్‌షిప్ అవకాశాలు మరియు భవిష్యత్ కెరీర్ మార్గాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించారు. ఈ ఫెయిర్‌కు అకాడమిక్ డైరెక్టర్ డా. రవి సూర మార్గనిర్దేశం చేయగా, జనరల్ మేనేజర్ పి. శ్రీకాంత్, ఏజీఎం హైదరాబాద్ ముషామ్ శ్రీనివాస్ సమర్థవంతమైన నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. అన్ని దీక్షా బ్రాంచ్‌ల సమన్వయాన్ని బ్రాంచ్‌ల కోఆర్డినేటర్ బి. శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన అనేక యూనివర్సిటీలు పాల్గొని విద్యార్థులకు ప్రత్యక్షంగా మార్గనిర్దేశం చేశారు. విద్య, మేనేజ్‌మెంట్, టెక్నాలజీ, హెల్త్‌కేర్, రీసెర్చ్ రంగాలకు సంబంధించిన కోర్సులపై పూర్తి సమాచారం అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిపుణుల సూచనలతో తమ భవిష్యత్ చదువులు మరియు కెరీర్‌పై స్పష్టత పొందారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో దీక్షా జూనియర్ కాలేజీ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది.















# హుస్నాబాద్ మార్కెట్ యార్డు అభివృద్ధికి భారీగా నిధులు విడుదల:

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**


GOVERNMENT OF TELANGANA
AGRICULTURE AND COOPERATION (MKT.II) DEPARTMENT

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అభివృద్ధి పనుల కోసం 805.50 లక్షల రూపాయలకు పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు. హుస్నాబాద్ ఏఎంసీ పరిధిలోని మార్కెట్ యార్డు హుస్నాబాద్ లో గోడౌన్ లు, కవర్డ్ షెడ్డులు, మార్కెట్ లోతట్టు ప్రాంతాల్లో ఉపరితల సీసీ పనుల కోసం 335.00 లక్షలు రూపాయలు.హుస్నాబాద్ మార్కెట్ యార్డు లో బ్యాలెన్స్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 25.00 లక్షల రూపాయలు. మార్కెట్ యార్డు లో విద్యుదీకరణకు 26.00 లక్షలు.హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కాంపౌండ్ వాల్ మరియు ఇంటర్నల్ బాక్స్ డ్రైన్ వెంబడి ఓపెన్ డ్రెయిన్ నిర్మాణానికి 400.00 లక్షల రూపాయలు.
గోడౌన్ లకు షెడ్డులు పివిసి గట్టర్లు, డౌన్ స్పౌట్ లను కవర్ చేయడానికి ఎంఎస్ గట్టర్లను అందించడానికి 19.50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో మార్కెట్ యార్డు అభివృద్ధికి కి భారీగా నిధులు కేటాయించడం పట్ల రైతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.
హుస్నాబాద్ మార్కెట్ యార్డు కు నిధులు 8.5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## కోహెడ హై స్కూల్ సందర్శించిన: సర్పంచ్ బందెల సుజాత

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**





సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామం హై స్కూల్ సందర్శించిన సర్పంచ్ బందెల సుజాత. హైస్కూల్ లో పిల్లల మధ్యాహ్నం భోజనం సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న సర్పంచ్ బందెల సుజాత. అనంతరం ఎంపీడీవో, కృష్ణయ్య, ఎంఈఓ రవీందర్ రెడ్డి తో కలిసి గ్రామీణ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన సర్పంచ్ బందెల సుజాత. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. కోహెడ హైల్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి వెళ్ళాలి అని, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో నిలబడేలా రాణించాలని, క్రీడాల్లో మానసిక ఉల్లాసం ఉంటుంది అని, విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ బందెల సుజాత అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కందాల వేంకటేష్, కార్యదర్శి మాధురి,వార్డ్ సభ్యులు, బండ జగన్, గుగ్గిళ్ల శ్రీనివాస్, నంగునూరి కిరణ్, కట్ట ప్రవీణ్, ఉపాధ్యాయులు నరేష్, పిఈ టి, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారక్క దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో సమ్మక్క- సారక్కను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి మాట్లాడుతూఅందరికీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా శుభాకాంక్షలు. సమ్మక్క-సారలమ్మ అమ్మవారినీ దర్శించుకోవడం జరిగింది వనదేవతల ఆశీర్వాదంతో అందరూ బాగుండాలి.రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు పోవాలని అమ్మవారిని వేడుకున్న.పేదల కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు దిగ్విజయంగా నిరంతరరాయంగా కొనసాగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్న.

# రైతుల నోట్లో మట్టి కొట్టి: బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తారా.?

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా లేదు పెట్టుబడి సాయానికి దిక్కులేదు.బ్రేకులు లేని బస్సులా కాంగ్రెస్ పాలన. వెంటనే రైతు బంధు, బోనస్, పంట నష్టం డబ్బులు విడుదల చేయాలి.సిద్దిపేట మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు.హరీష్ రావు కామెంట్స్:కేంద్ర ప్రభుత్వం కందులకు రూ. 8,000 మద్దతు ధర నిర్ణయించింది. దళారులను నమ్మి మోసపోకుండా రైతు సోదరులంతా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.
మన దేశంలో నూనె గింజలు, పప్పు దినుసుల కొరత ఉంది. అందుకే రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి వరికి ప్రత్యామ్నాయంగా సన్ ఫ్లవర్, ఆయిల్ పామ్, పప్పు దినుసులు సాగు చేస్తే భూసారం పెరుగుతుంది, చీడపీడలు తగ్గుతాయి, అధిక లాభాలు వస్తాయి. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.
ఎరువుల కోసం మళ్ళీ చెప్పులు లైన్లో పెట్టే రోజులొచ్చాయి.బీజేపీ ప్రభుత్వం సబ్సిడీలకు కోత పెట్టాలని ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తోంది.
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీలో పూర్తిగా విఫలమైంది. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ ఎరువులకు కొరత రాలేదు.కరోనా వచ్చినా,నోట్లు రద్దయినా రైతులకు ఇబ్బంది రాలేదు.
కానీ కాంగ్రెస్ వచ్చాక మళ్ళీ ఎరువుల కోసం తెల్లవారు జామున 3 గంటలకు వచ్చి క్యూలైన్లలో చెప్పులు పెట్టి నిలబడే చీకటి రోజులను తీసుకువచ్చారు.
యూరియా దొరక్క రైతులు ప్రైవేటులో అధిక ధరలకులిక్విడ్ ఎరువులు కొంటూ నష్టపోతున్నారు.
ఫిబ్రవరి వచ్చినా రైతు బంధు జాడ లేదు.
యాసంగి సాగు పనులు సాగుతున్నాయి. దుక్కి దున్ని,నాట్లు వేసి, కలుపు తీసి ఎరువులు వేసే సమయం ఇది.కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్ లోనే రైతు బంధు టింగు టింగుమని ఫోన్లలో మోగేది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశానిర్దేశం లేదు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? 15 వేలా? 12 వేలా? ఎన్ని ఎకరాలకు ఇస్తారు? అనే దానిపై స్పష్టత లేదు.రైతులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెడుతున్నారు. ఆ మిత్తీల భారం రైతుల మీదే పడుతోంది.రైతులకు నీళ్లు బంద్..బీరు ఫ్యాక్టరీలకు నీళ్లు మాత్రం ఫుల్.మెదక్ జిల్లాలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సింగూరు ప్రాజెక్టు కింద 40 వేల ఎకరాలు, గణపురం ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలు..మొత్తం 70 వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారు. కారణం అడిగితే రిపేర్లు ఉన్నాయి, నీళ్లు లేవు అంటున్నారు.రైతులకు ఇవ్వడానికి లేని నీళ్లు బీరు ఫ్యాక్టరీలకు ఎక్కడి నుంచి వస్తున్నాయి?ఎక్సైజ్ శాఖ కార్యదర్శి స్వయంగా వచ్చి బీరు ఫ్యాక్టరీలకు నీళ్లు ఆపొద్దు, ఫుల్ గా ఇవ్వండి అని ఆదేశాలు ఇస్తున్నారు.
మీకు రైతుల కంటే బీరు ఫ్యాక్టరీల ఓనర్లు ఇచ్చే లంచాలు, కమిషన్లే ముఖ్యమా?రైతులు లంచాలు ఇవ్వరని వారి పంటలను ఎండబెడతారా?కేసీఆర్ పాలనలో ఎప్పుడూ క్రాప్ హాలిడే లేదు. మీకు బీరు ఫ్యాక్టరీల మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదు.
హెలికాప్టర్లో వచ్చి హామీలిచ్చారు. పైసా విడుదల చేయలేదు,పోయిన వానాకాలంలో వడగండ్ల వాన వల్ల పంట నష్టపోతే, ముఖ్యమంత్రి హెలికాప్టర్లో వచ్చి ఎకరానికి 10 వేలు ఇస్తామని చెప్పారు. ఏడాది గడిచింది.ఇప్పటికీ ఒక్క పైసా ఇవ్వలేదు. మొన్నటి తుఫాను నష్టానికీ పరిహారం లేదు.
బోనస్ పైసలు సగం మందికే ఇచ్చారు, మిగతా వారికి దిక్కులేదు. పోయిన యాసంగి బోనస్ 1100 కోట్లు పెండింగ్ ఉంది. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాను.

# తెలంగాణ అబ్కారీ శాఖలో జరుగుతున్న మరో స్కాం బయట పెట్టిన

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**







తెలంగాణలో మైక్రో బ్రూవరీస్ 110 అప్లికేషన్లు రాగా 25 ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.
మంత్రి కోటాలో 4, సీఎం కోటా కింద 21 సెలెక్ట్ చేసుకున్నారుఈ మధ్య సీఎంకు తోడై, నీడై ఇంట్లోనే ఉంటాడు ఆ నాయకుడు.ఈ మధ్య బాగా వార్తల్లో ఉన్నారు.ఆయన కారు నేరుగా సీఎం ఇంట్లోకి వెళ్తుంది.ఈ మధ్య సీఎం తిరుపతి వెళ్తే కూడా నీడగా వెంటే ఉన్నాడుఒక్కో బ్రూవరీకి ఒక్క కోటి 80 లక్షల ధర నిర్ణయించారు.కోటిన్నర సీఎంకు, మిగతా 30 లక్షలు తోడు నీడ ఉండే నేతకు,110 అప్లికేషన్లు వచ్చాయి అంటున్నారు కదా వైన్స్ లకు లాటరీ తీసినట్టు ఎందుకు లాటరీ తీయడం లేదు హరీష్ రావు ప్రశ్నించారు.

# జర్నలిస్టులకు అక్రిడేషన్లు కొలమానం కాదు

## డిజె ఎఫ్ డబ్ల్యూ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్

## డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఆర్ ఎన్ ఐ గుర్తింపు కలిగిన మీడియా సంస్థలు ఇచ్చే ఐడీ కార్డ్స్ డమ్మీలా..
సోషల్ మీడియా కూడా పెరిగింది,అయితే గుర్తింపు తప్పనిసరి..యూ ట్యూబర్స్ కి ట్రేడ్ మార్క్,మీడియా సంస్థగా రిజిస్ట్రేషన్ లు ఉంటాయి.
ఈ మధ్య కాలంలో మీడియా పై ఎక్కడాలేని ఆంక్షలు పెరిగి పోయాయి. కారణం మీడియా ముసుగులో కొందరు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, మీడియా అనే హోదాలో లేనిపోని హుందాతనం ప్రదర్శన చేస్తున్నారు. మీడియా గుర్తింపు కార్డ్ ఉంటే చాలు. ఆ కార్డ్ ఉన్న వ్యక్తి కి వెయ్యి ఏనుగుల బలం ఉన్నట్లు, వ్యవహరిస్తున్నారు కొందరు. సరిగ్గా ఇక్కడే ఐడీ కార్డ్స్ కాకుండా అక్రిడేషన్స్ అనేవి ప్రామాణికంగా చూస్తున్నారు.
పోలీసులు స్పెషల్ డ్రైవ్ జరిపి అక్రిడేషన్ల కార్డులు లేకుండా తిరుగుతున్న వాహనాలను ఆపి, తనిఖీ చేసి ప్రెస్ అని స్టిక్కర్ వేసుకున్న వాహనదారులకు, అక్రీడేషన్ లేకుండా ప్రెస్ స్టిక్కర్ వేసుకో కూడదని కౌన్సెలింగ్ ఇస్తున్న ఘటనలు రాష్ట్రంలో ఉన్నాయి. ఇటువంటి విధానాల పట్ల గతంలో అల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు సీహెచ్. పూర్ణచంద్ర రావు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేయడం జరిగింది.



వాస్తవానికి అక్రిడేషన్ కార్డ్ ని ప్రభుత్వం ఒక్కొక్క మీడియా హౌస్ లో కొంత మంది జర్నలిస్టులకు మాత్రమే నిబంధనలకు లోబడి జారీ చేస్తుందని, అయితే అదే ప్రెస్ స్టిక్కర్ వేసుకోవద్దు ఆనేందుకు కొల మానం కాదని,ఆయా మీడియా హౌస్ లు జారీ చేసిన ఆ సంస్థ జర్నలిస్ట్ గుర్తింపు కార్డ్ ని పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖల ఉద్యోగులకు మాదిరి కలిగి ఉన్న జర్నలిస్టులను ఆ సంస్థ జారీచేసిన గుర్తింపు కార్డు ని తనిఖీ చెయ్యాలి గాని, అక్రిడేషన్ల కార్డ్ కాదు ఆన్నారు.
అసలు అక్రిడేషన్ కార్డ్ మీదే ననే నిబంధన ఉంటుందని పైగా ఇది కలిగి ఉన్న వారు ప్రభుత్వ గుర్తింపు కలిగియున్నట్లు కూడా ఎక్కడా పేర్కొన కూడదు. ప్రభుత్వ ఐడపి ఆర్, జి.ఓ లో కూడా పేర్కొనబడి ఉంటుంది. అలాంటి అక్రిడేషన్ల కార్డు లేని జర్నలిస్టులను ఇబ్బంది పెట్టకుండా సంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డులు ప్రమాణంగా తీసుకోవాలన్నారు. ఒకవేళ తనిఖీ చేసిప్పుడు ఆ గుర్తింపు కార్డులు నకిలీవి అయినా, ఒకవేళ ఆ సమయంలో సంస్థ గుర్తింపు కార్డు చూపించ లేకున్నా అలాంటి వారి స్టిక్కర్లు తొలగించ వచ్చని, ఒకప్పుడు పూర్ణచంద్రరావు విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్లు అనేవి కొన్ని ప్రభుత్వ సౌకర్యాలు పొందేందుకు గుర్తింపు తప్ప జర్నలిస్ట్ వృత్తికి కొల మానం మాత్రం కాదని ఆయా మీడియా సంస్థలు జారీ చేసే గుర్తింపు మాత్ర మే అని పేర్కొన్నారు.
ఈ క్రమంలో కొందరు తమ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ వేసుకుని నిజమైన జర్నలిస్టులకు...అక్రిడేషన్ లేని జర్నలిస్ట్ లకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.. ఇటువంటి వారిపై పోలీ సులు చర్యలు తీసు కోవడం మంచిదే... కనీసం అక్రిడేషన్ లేక పోయినా సంస్థ గుర్తింపు కార్డు అయినా జర్నలిస్ట్ కలిగి ఉండాలి. చాలా మీడియా సంస్థలు తమ సంస్థకు పని చేసే జర్నలిస్ట్ కు ఐడీ కార్డ్స్ ఇవ్వాలి. నకిలీ ఐడీ కార్డులతో మనుగడ సాగిస్తున్న కొందరు నకిలీ విలేకరుల ఆట కట్టించాలి... అంటే ఒక నిర్దిష్ట మైన ప్రణాళికలతో తమ సంస్థలో పని చేసే ప్రతి విలేకరుకు గుర్తింపు కార్డు ఇచ్చేలా మీడియా సంస్థలు ఐడీ కార్డు లేని జర్నలిస్టుల సమస్య పరి ష్కరించే దిశగా ఆలోచన చెయ్యాలి. మీడియా అక్రిడేషన్స్ వేలకు వేలు అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న నేపథ్యంలో కేవలం అక్రి డేషన్స్ ని ప్రామాణికం చేసుకుని అబ్బో...వీరికి అక్రిడేషన్ ఉంది కాబట్టి సార్ చాలా పెద్ద జర్నలిస్ట్ అని.. పోలీసులు, ఇతర ప్రభుత్వ అధికారులు నమ్మేయడం సరికాదు... ఈ రోజున ఎవరో తెలియదు గానీ వారికి అక్రిడేషన్ ఉంటుంది అనేది ప్రభుత్వ అధికారులు తెలుసుకోవాలి. అటువంటి వారి పేపర్ ఏదో ఛానల్ ఏదో తెలియదు... పలు వ్యాపారాలు చేసుకునే వారికి కూడా అక్రిడేషన్ ఉంది అంటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది.. మీడియా ఇలా అయిపోయింది.

## ఎంపీడీవోను సన్మానించిన విష్ణు సేన నాయకులు.

**ఉదయం న్యూస్ సి. బెలగల్ జనవరి 29**



సి బెళగల్ మండల ఎంపీడీవో రాణెమ్మ ను సి . బెలగల్ విష్ణు సేన నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .సిరి అందుకున్నందుకు చేతుల మీద ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎంపీడీవో రాణెమ్మ ను కలసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాణెమ్మ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధికి అధికారులు నాయకులు, ఆయా గ్రామాల నాయకులు ప్రజలు సహకరించడం వల్ల ఈరోజు సి.బెళగల్ మండలం నుండి ఉత్తమ ఎంపీడీవో గా ఎన్నికయ్యానని మునుముందు ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు సేన హమాలి యూనియన్ అధ్యక్షుడు పే మర భీమన్న, బుడ్డన్న ఫోరం ఫర్ ఆర్టీఐ కోడుమూరు నియోజకవర్గం అధ్యక్షులు జీవరత్నం. వెంకప్ప జాను, ఎంపీడీవో కార్యాలయసిబ్బంది డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి ఏవో శ్రీనివాసులు సీనియర్ అసిస్టెంట్ జయ ప్రకాష్ జూనియర్ అసిస్టెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం క్యాంప్ కార్యాలయం

**అమరావతి**



రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష లి రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారులు, రోడ్ డెన్సిటీ పెంపు తదితర అంశాలపై సమావేశంలో చర్చ ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త రహదారుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం సమీక్ష ప్రాజెక్టులు చేపట్టే విషయంలో ఏపీ బెంచ్ మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సీఎం సూచనహాజరైన రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు

## గౌరవ శ్రీ కీల్లో సాయిరామ్ గారు



అరకు ఉత్సవాలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పర్యటక శాఖ మరియు సినీ ఆటోగ్రాఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారికి, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి గారికి, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిసిసి చైర్మన్ శ్రీ కిడారి శ్రవణ్ కుమార్ గారికి, మరియు అరకు అసెంబ్లీ ఇన్చార్జ్ మరియు ~~~~~జ జోనల్ చైర్మన్ విజయనగరం సియ్యారి దున్నుదొరగారికి, మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ సభ్యులు శ్రీ కిల్లో సాయిరాం గారు కలిశారు.......

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరాం గారు మాట్లాడుతూ ఈ అరకు ఉత్సవానికి విష్ చేసిన ప్రజలకు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన కళాకారులకు మన గిరిజన సాంప్రదాయం ఉట్టిపడేలా అరకు సలి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో నేను కూడా పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ సభ్యులు కిలో సాయిరాం గారు తన సంతోషి వ్యక్తం చేశారు...... కీల్లో సాయిరామ్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ నెంబర్ సభ్యులు (గగవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్)

# వారి కోసం ఎస్‌బీఐ స్పెషల్ స్కీమ్.. ఎక్కువ వడ్డీ దీంట్లోనే..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్ల కోసం ఎన్నో రకాల స్కీమ్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తూ స్పెషల్ పథకాలు కూడా ప్రవేశపెట్టింది. వీటిల్లో అమృత్ కలశ్, సర్వోత్తమ్ ఎఫ్‌డీ, ఎస్‌బీఐ వీకేర్ వంటి స్కీమ్స్ వంటివి ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం ఉద్దేశించిన వీకేర్ పథకం గురించి ఇప్పుడు చూద్దాం.
సీనియర్ సిటిజెన్ల కోసమే భారతీయ స్టేట్ బ్యాంక్ ఒక స్పెషల్ స్కీమ్ తీసుకొచ్చింది. అదే వీకేర్. సీనియర్ సిటిజెన్లకు ఈ పథకంలో భాగంగా రెగ్యులర్ డిపాజిట్లతో పోలిస్తే అధిక వడ్డీ అందిస్తుంది. 5 సంవత్సరాల నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై ప్రస్తుతం ఈ స్కీంలో ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తోంది ఎస్‌బీఐ. ఈ స్కీమ్స్‌ను పరిమిత కాలవ్యవధితో తీసుకొస్తుంటాయి. ఇందులో చేరేందుకు గడువు ముగుస్తోంది.
గతంలో కస్టమర్ల డిమాండ్ నేపథ్యంలో పలుమార్లు ఈ పథకాల గడువుల్ని పొడిగించిన ఎస్బీఐ.. మరి ఇప్పుడు పొడిగిస్తుందో లేదో చెప్పడం కష్టం. ప్రస్తుతానికి అయితే 2024, మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ మేరకు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంది. ఫ్రెష్ డిపాజిట్స్ సహా రెనివల్ చేసుకునేవారికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని ఎస్బీఐ వెల్లడించింది.
సాధారణంగా ఎస్‌బీఐ సహా ఇతర ఏ బ్యాంకులు అయినా జనరల్ సిటిజెన్లతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ ఎక్కువ అందిస్తుంటాయి. కూడా అలాగే ఆఫర్ చేస్తోంది. ఈ బ్యాంకు ఇప్పుడు సీనియర్ సిటిజెన్లకు వారం రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనిష్టంగా 4 శాతం నుంచి 7.50 శాతం వరకు వడ్డీ అందిస్తోంది.
అత్యధికంగా ఎస్బీఐ వీకేర్ స్పెషల్ ఎఫ్‌డీపైనే 7.50 శాతం వడ్డీ అందిస్తోంది. వీకేర్ స్పెషల్ ఎఫ్డీ టెన్యూర్ 5 నుంచి 10 ఏళ్లుగా ఉంటుంది. ఈ టెన్యూర్ డిపాజిట్‌పైనే అత్యధిక వడ్డీ అందుతోంది. దీంట్లో రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
ఉదాహరణకు ఎస్బీఐ వీకేర్ స్కీమ్‌లో ఐదేళ్ల టెన్యూర్‌కు ఇప్పుడు రూ. లక్ష డిపాజిట్



చేసినట్లయితే ప్రస్తుతం ఉన్న 7.50 శాతం వడ్డీ లెక్కన మెచ్యూరిటీకి మీ చేతికి రూ. 44,995 వడ్డీ వస్తుంది. మీ చేతికి మొత్తం రూ. 1,44,995 అందుతుంది. అదే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే వడ్డీతో కలిపి మీ చేతికి రూ. 7,24,974 వస్తుంది.
ఇక ఈ బ్యాంకుల గురించి చూస్తే సీనియర్ సిటిజెన్లకు 7 నుంచి 45 రోజుల డిపాజిట్లపై 4 శాతం వడ్డీ, 46 రోజుల నుంచి 179 రోజుల పై 5.25 శాతం వడ్డీ వస్తుంది. 180-210 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతం వడ్డీ, 211 రోజుల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల డిపాజిట్లపై 7.30 శాతం, రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపైనా 7.50 శాతం వడ్డీ అందుతోంది. ఎస్‌బీఐ ఇతర స్పెషల్ స్కీమ్స్ విషయానికి వస్తే 400 రోజుల టెన్యూర్‌తో ఎస్‌బీఐ అమృత్ కలశ్ పథకం ఉంది. దీంట్లో రెగ్యులర్ సిటిజెన్లకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ స్కీం లాస్ట్ డేట్ కూడా 2024, మార్చి 31గానే ఉంది. ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్లను కూడా ఆఫర్ చేస్తోంది. ఇందులో సీనియర్ సిటిజెన్లకు 1111, 1777, 2222 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై వరుసగా 7.15 శాతం, 7.15 శాతం, 7.40 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఎస్‌బీఐ సర్వోత్తమ్ ఎఫ్‌డీ కింద ఏడాది టెన్యూర్‌పై 7.60 శాతం, రెండేళ్ల టెన్యూర్‌పై 7.90 శాతం వడ్డీ అందుతోంది.

# సిబిల్ స్కోరు లేకున్నా ఈజీగా రుణం పొందొచ్చు

భారత్‌లోని అన్ని బ్యాంకుల్లో దాదాపు అన్ని రకాల లోన్లు అందుబాటులో ఉంటాయి. హోం లోన్, వెహికిల్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏది కావాలన్నా సిబిల్ స్కోరు అనేది తప్పనిసరి అన్న సంగతి తెలిసిందే. అయితే సిబిల్ స్కోరు లేకుండా కూడా పర్సనల్ లోన్ పొందే అవకాశం ఉంటుందా. క్రెడిట్ స్కోరు లేకున్నా కొన్ని ప్రత్యేక అంశాల్ని పరిగణనలోకి తీసుకొని లోన్లు అందిస్తుంటాయి. అత్యవసర సమయాల్లో డబ్బు కావాలంటే పర్సనల్ లోన్లు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పొచ్చు.
తక్షణమే లోన్ కావాలంటే.. బ్యాంకులు మొదట చెక్ చేసేది అర్హతలు. అర్హతల విషయానికి వస్తే మొదట మంచి ఆదాయం ఉండాలి. మంచి సిబిల్ స్కోరు ఉండాలి. ఏ బ్యాంక్ అయినా లోన్ ఇచ్చే ముందు.. సదరు దరఖాస్తుదారు క్రెడిట్ హిస్టరీ (రుణ చరిత్ర) తెలుసుకుంటుంది. గతంలో మీరు తీసుకున్న లోన్ వివరాలు, గత చెల్లింపుల చరిత్ర, క్రెడిట్ కార్డుల వినియోగం ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని లోన్




ఇవ్వాలా వద్దా అని చూస్తుంటాయి. అయితే సిబిల్ స్కోరు లేకుండా లోన్ పొందొచ్చా? ఈ ఛాన్స్ ఉంది. అదెలాగో చూద్దాం.
సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఇవ్వాలంటే బ్యాంకులు రిస్క్‌గా భావిస్తాయి. అయితే కొన్ని బ్యాంకులు, ఇతర నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మాత్రం సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఆఫర్ చేస్తుంటాయి. దీని కోసం కొన్ని ప్రత్యేక పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి. ఇక్కడ మీరు లోన్ తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని.. మీ శాలరీ స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్‌ను బట్టి అంచనా వేసి లోన్ మంజూరు చేయొచ్చు. మీకు ఏదైనా బ్యాంకులో శాలరీ అకౌంట్ ఉంటే.. మీ ఆర్థిక లావాదేవీల కు సంబంధించి రికార్డులు, వివరాలు వాటి దగ్గరే ఉంటాయి. ఇక్కడ ప్రీఅప్రూవ్డ్ లోన్లు లభించే అవకాశం ఉంటుంది. లోన్ ప్రాసెస్ కూడా వేగంగా జరుగుతుంది.
కొన్ని రుణదాతలు సంప్రదాయ క్రెడిట్ స్కోరు కాకుండా ఇతర పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి. మీ డిజిటల్ బ్యాంకింగ్ హిస్టరీ కావొచ్చు లేదా మీరు యుటిలిటీ బిల్స్ పేమెంట్ చేయడం వంటివాటిని పరిశీలిస్తాయి.మీ క్రెడిట్ స్కోరుతో పని లేకుండా గ్యారంటర్ సాయంతో లోన్ పొందొచ్చు. మీరు గ్యారంటర్‌గా పెట్టుకున్న వ్యక్తి రుణ చరిత్ర బాగుంటే సరిపోతుంది. మీకు సరైన క్రెడిట్ స్కోరు లేకపోయినా.. స్థిర ఆదాయం ఉందని నిరూపించగలిగితే రుణ సంస్థలు లోన్లు ఆఫర్ చేస్తాయి. దీని కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆదాయపు పన్ను రిటర్న్స్ వంటివి సమర్పించాలి. ప్రధానంగా మీరు ఆర్థిక



క్రమశిక్షణ కలిగి ఉన్నారా లేదా అనే విషయమే చూస్తాయి.
ఇబ్బందులివే.. క్రెడిట్ స్కోరు చెక్ చేయకుండా రుణ సంస్థలు లోన్లు ఇచ్చేముందు మీరు కొన్ని అంశాల్ని పరిశీలించాల్సి ఉంటుంది. ఇక్కడ వడ్డీ రేట్లు ఇతర వాటితో పోలిస్తే ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. క్రెడిట్ స్కోరు 750 కంటే మెరుగ్గా ఉంటే చాలా బ్యాంకుల్లో తక్కువ వడ్డీకే లోన్లు వస్తాయి. సిబిల్ స్కోరు లేని సమయంలో రుణ దాతలు.. టెన్యూర్ ఎక్కువ కాలం ఇవ్వవు. అంటే తక్కువ కాలంలో నెలవారీగా పెద్ద మొత్తంలో ఈఎంఐలు చెల్లించాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా ఇబ్బందుల్ని సృష్టించే అవకాశం ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజులు సహా ఇతర టర్మ్స్ అండ్ కండీషన్స్ పేరిట ఎక్కువ రుసుములు వసూలు చేసే రిస్క్ ఉంటుంది.

# 93 ఏళ్ల వయసులో ఐదో పెళ్లి చేసుకోనున్న బిలియనీర్..

93 ఏళ్ల వయసులో పెళ్లికి సిద్ధమై బిజినెస్‌మెన్, బిలియనీర్ అయిన రూపర్ట్ మర్డోక్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఇప్పటికే నలుగురిని పెళ్లి చేసుకుని వారితో విడాకులు తీసుకున్న రూపర్ట్ మర్డోక్ ఐదోసారి పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇటీవలే తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జూన్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.
ఫేమస్ ఆస్ట్రేలియన్-అమెరికన్ బిజినెస్‌మెన్, మీడియా టైకూన్, బిలియనీర్ రూపర్ట్ మర్డోక్ మరో పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్‌లు చేసుకున్న రూపర్ట్ మర్డోక్.. తాజాగా మరో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఇప్పటికే నలుగురు భార్యలకు విడాకులు ఇచ్చిన రూపర్ట్ మర్డోక్.. 93 ఏళ్ల వయసులో ఐదో వివాదం చేసుకునేందుకు రెడీ అయ్యారు. తన స్నేహితురాలు, 67 ఏళ్ల ఎలీనీ జుకోవాను మనువాడనున్నారు. వీరికి ఇటీవలె ఎంగేజ్‌మెంట్ కూడా జరిగినట్లు అమెరికా మీడియా వెల్లడించింది. దీంతో ఈ వివాహానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్‌గా మారాయి.
కాలిఫోర్నియాలోని తన ఎస్టేట్‌లో రూపర్ట్ మర్డోక్, ఎలీనీ జుకోవాను ఈ ఏడాది జూన్‌లో వివాహం చేసుకోనున్నట్లు ఆ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే ఈ పెళ్లి వేడుకకు హాజరయ్యేవారికి ఆహ్వాన పత్రికలు కూడా పంపించినట్లు సమాచారం. రూపర్ట్ మర్డోక్‌కు ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్లు అయ్యాయి. గత సంవత్సరం ఆన్ లెస్లీ స్మిత్‌తో రూపర్ట్ మర్డోక్‌కు ఎంగేజ్‌మెంట్ కాగా.. నెల రోజుల లోపే వారిద్దరూ విడిపోయారు. దీంతో వారికి పెళ్లి జరగలేదు. దీంతో ఈ ప్రస్తుతం ఆరో ఎంగేజ్‌మెంట్ కాగా.. జూన్‌లో ఐదో వివాహం జరగనుంది.
కొన్ని నెలల కిందట రూపర్ట్ మర్డోక్‌కు మాజీ భార్య విన్‌డీ డెంగ్ ఇచ్చిన ఓ పార్టీలో ఎలీనీ జుకోవా.. ఆయనకు పరిచయం అయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉండగా.. తాజాగా ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోనున్నారు. రష్యాకు చెందిన ఎలీనీ జుకోవా.. అమెరికాకు వలస వచ్చి స్థిరపడ్డారు. ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు. ఆ



తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. అనంతరం చైనా వ్యాపారవేత్త విన్‌డీ డెంగ్‌ను వివాహం చేసుకున్న రూపర్ట్ మర్డోక్ ఆమెకు కూడా విడాకులు ఇచ్చారు. ఆ తర్వాత అమెరికా మోడల్ జెర్రీ హాల్‌ను పెళ్లి చేసుకున్నా.. చివరికి ఆమెతో కూడా విడిపోయారు. ఇక తన రెండో భార్య జర్నలిస్ట్ అన్నా మరియా మన్ నుంచి విడిపోయిన సమయంలో రూపర్ట్ మర్డోక్ చెల్లించిన భరణం.. అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలిచింది. అప్పుడు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తిని భరణంగా రాసి ఇచ్చినట్లు సమాచారం.
1950 ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన రూపర్ట్ మర్డోక్.. న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ న్యూస్ పేపర్లను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరికాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్, వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్ సంస్థలను కొనుగోలు చేశారు. 1996 లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించిన రూపర్ట్ మర్డోక్.. 2013 లో న్యూస్‌కార్ప్ సంస్థను స్థాపించారు. ఇక తన కెరీర్‌లో అనేక వివాదాలు ఎదుర్కొన్న మర్డోక్.. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుంభకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేశారు. ఇక 2023 సెప్టెంబరులో తన వ్యాపారాలు మొత్తాన్ని కుమారులకు అప్పగించిన రూపర్ట్ మర్డోక్.. ప్రస్తుతం ఆయా సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.

**ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు.**

# భారత్ అంటే అదే భయం, అదే అక్కసు.. 'జీ4 మోడల్' సాక్షిగా బుద్ధి బయటపెట్టిన పాకిస్థాన్

ఈ ప్రపంచంలో భారత్ ఎదుగుదలను జీర్ణించుకోని దేశాల జాబితా తీస్తే పాకిస్థాన్ ముందు ఉంటుంది. ఆ తర్వాతి స్థానం చైనాది అనుకోండి.. అది వేరే విషయం. ఐక్యరాజ్య సమితి సాక్షిగా.. భారత్ వ్యతిరేకతను పాకిస్థాన్ మరోసారి బయటపెట్టుకుంది. భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్ సహా మిగతా దేశాలు డిమాండ్ చేస్తుండగా.. మన దేశానికి ఎక్కడ శాశ్వత సభ్యత్వం దక్కుతుందోనని పాకిస్థాన్ తెగ గింజుకుంటోంది. ఐరాసలో పాక్ రాయబారి స్పందనే దీనికి నిదర్శనం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్‌తోపాటు మిగతా దేశాలు ఎప్పటి నుంచో కోరుతున్న సంగతి తెలిసిందే కదా. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్య సమితి ఏర్పాటు కాగా.. నాటి పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలిలో ఐదు దేశాలకు శాశత్వ సభ్యత్వం కల్పించగా.. మరో పది దేశాలకు తాత్కాలిక సభ్యత్వం ఉంది. అయితే ఈ 80 ఏళ్లలో ప్రపంచం ఎంతగానో మార్పులొచ్చాయి. కొత్త ఆర్థిక శక్తులు పుట్టుకొచ్చాయి. దీంతో భద్రతా మండలిలో మార్పులు చేయాలని చాలా ఏళ్లుగా ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, చైనాలకు మాత్రమే వీటో అధికారం ఉంది. ఈ ఐదు దేశాల్లో ఏ ఒక్క దేశమైనా సరే తనకున్న 'వీటో' అధికారంతో కీలక తీర్మానాలకు అడ్డు తగలొచ్చు. భద్రతా మండలిని విస్తరిస్తే.. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న, ప్రపంచంలోని ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌కు కచ్చితంగా అందులో చోటు కల్పించాలి. ఇది ఇష్టం లేని చైనా ఏవేవో సాకులు చెబుతోంది. భారత్‌తోపాటు జపాన్, బ్రెజిల్, జర్మనీ దేశాలు జీ4 కూటమిగా ఏర్పాటై.. భద్రతా మండలిలో సంస్కరణల పట్ల స్వరం వినిపిస్తున్నాయి. ఈ నాలుగు దేశాల తరఫున తరఫున ఐక్యరాజ్య సమితిలోని భారత రాయబారి రుచిరా కాంబోజ్ 'జీ-4 మోడల్' గురించి మిగతా సభ్య దేశాలకు వివరించారు. భద్రతా మండలి సంస్కరణపై ప్రభుత్వాల మధ్య చర్చ (ఇంటర్‌గవర్నమెంటల్ నెగోషియేషన్స్ ఆన్ సెక్యూరిటీ కౌన్సిల్ రీఫార్మ్స్ - ఐజీఎన్)ల్లో పాల్గొన్న సందర్భంగా రుచిరా జీ-4 మోడల్



గురించి ప్రసంగించారు.
1945 నాటి భౌగోళిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలి ఏర్పాటైందని.. అప్పటితో పోలిస్తే ప్రపంచంలో ఎన్నో మార్పులొచ్చాయని భారత్ స్పష్టం చేసింది. దీంతో భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుతం భద్రతా మండలిలో 15 దేశాలకు సభ్యత్వం ఉండగా.. దీన్ని 25-26కు పెంచాలని సూచించింది. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని.. ప్రస్తుతమున్న పది దేశాలకు అదనంగా మరో 4 లేదా 5 దేశాలకు తాత్కాలిక సభ్యత్వం కల్పించాలని భారత్ డిమాండ్ చేసింది. ఆఫ్రికా, ఆసియా నుంచి రెండు దేశాలు చొప్పున, లాటిన్ అమెరికా అండ్ కరేబియన్ దేశాల నుంచి ఒక దేశానికి, పశ్చిమ యూరప్ ఇతర ప్రాంతాల నుంచి మరో దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ ప్రతిపాదించింది. అయితే ఏ దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలనే విషయాన్ని మాత్రం జీ4 మోడల్ చెప్పడం లేదని భారత రాయబారి రుచిరా తెలిపారు. కొత్తగా శాశ్వత సభ్యత్వం పొందే దేశాలకు ఇప్పటి శాశ్వత సభ్యదేశాల్లాగే అన్ని హక్కులు, బాధ్యతలు ఉంటాయని.. అయితే వీటో విషయంలో సమీక్షించి ఓ నిర్ణయం తీసుకునే వరకు కొత్తగా సభ్యత్వం పొందే దేశాలు వీటోను ఉపయోగించవని జీ-4 మోడల్ పేర్కొంది. అంతే కాదు చైనా తనకున్న వీటో అధికారంతో సంస్కరణలకు అడ్డు తగిలే అవకాశం ఉండటంతో.. మండలి సంస్కరణల విషయంలో వీటో చేయడానికి అనుమతించొద్దని కూడా సూచించింది. వచ్చే ఏడాది ఐరాస 80వ వార్షికోత్సవం ఉన్న నేపథ్యంలో భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టడానికి ఇదే మంచి సమయమని.. ప్రపంచ దేశఆలు, భావితరాలు ఇంకెంతో కాలం ఎదురు చూడలేవని కాంబోజ్ స్పష్టం చేశారు. చారిత్రకంగా జరిగిన అన్యాయాలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో.. వాటిని సరిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ప్రతిపాదించిన జీ-4 మోడల్‌ను ఫ్రాన్స్ స్వాగతించగా.. అమెరికా సైతం సుముఖత వ్యక్తం చేసింది. భారత్ జీ-4 మోడల్‌ను ప్రజెంట్ చేయగానే.. పాకిస్థాన్ దాన్ని వ్యతిరేకించింది. భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కడం ఏమాత్రం ఇష్టం లేని పాకిస్థాన్ మరోసారి తన బుద్ధిని బయటపెట్టుకుంది.
జీ-4 మోడల్ అప్రజాస్వామికమని, దానికి జవాబుదారీతనం లేనిదని, అసమానతలను పెంచేలా ఉందని దాని వల్ల నష్టం తప్పితే లాభం లేదని ఐరాసలోని పాకిస్థాన్ రాయబారి మునీర్ అక్రమ్ ఆరోపించారు. భద్రతా మండలిలో మార్పులకు తాము వ్యతిరేకమని పాకిస్థాన్ తెలిపింది. భద్రతా మండలిలో మార్పులు చేయాలంటున్న జీ-4 దేశాల ప్రతిపాదన వెనుక ఆంతర్యం ఏంటని మునీర్ ప్రశ్నించారు. జీ-4 మోడల్ ప్రపంచాన్ని వ్యతిరేక దిశలో నడిపిస్తుందని.. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించి.. 5 దేశాలకు మాత్రమే తాత్కాలిక సభ్యత్వం కల్పిస్తే.. శాశ్వత, తాత్కాలిక సభ్య దేశాల మధ్య నిష్పత్తి సగానికి తగ్గుతుందని.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందలేని మిగతా 182 దేశాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు తగ్గుతాయని పాకిస్థాన్ రాయబారి చెప్పారు. ఇప్పుడున్న తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను పది నుంచి 15-16కి పెంచితే ప్రపంచ దేశాల ప్రాతినిధ్యం ఎలా తగ్గుతుందో ఆ పాకిస్థాన్ రాయబారికే తెలియాలి. పాకిస్థాన్ ఉద్దేశం మంచిదే అయితే.. తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను ఇంకా పెంచాలనే సూచన చేయాలని తప్పితే.. జీ-4 మోడల్‌నే తప్పుబట్టడం అనేది.. భారత్ పట్ల ఆ దేశానికి ఉన్న భయాన్ని బయటపెట్టేలా ఉంది తప్పితే మరొకటి కాదు.

# ప్రెగ్నెంట్స్ తినొచ్చా..

ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. మరీ ముఖ్యంగా ఫుడ్ విషయంలో ఈ నేపథ్యంలో బొప్పాయి తినొచ్చా లేదా అనే అనుమానం ఉంటుంది. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు కొన్ని ఫుడ్స్ తినకపోవడమే మంచిది. అందులో బొప్పాయి ఒకటి. బొప్పాయి తింటే అబార్షన్ అవుతుందని చాలా మంది చెబుతారు. దీని గురించి కొండట్టి, మలబార్ మెడికల్ సెంటర్ డా. సఫియా మూసా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఈ విషయాన్ని పంచుకున్నారు. పండిన బొప్పాయి.. పండిన బొప్పాయి గర్భిణీలకు చాలా మంచిది. ఇందులో విటమిన్ ఎ, బి,సిలు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల, గర్భిణీలకు మంచిదని సఫియా మూసా చెప్పింది. ప్రెగ్నెంట్స్ చాలా మంది మలబద్ధకంతో బాధపడతారు. బొప్పాయి తింటే ఆ సమస్య తగ్గిపోతుంది. పండిన బొప్పాయి తింటే మంచిదే. కానీ, పచ్చి బొప్పాయి తినొద్దు. పచ్చి బొప్పాయిలో పపైన్ ఉంటుంది. ఇది ఊబకాయానికి కారణమవుతుంది. అందుకే దీనిని అస్సలు తినొద్దు..








పండిన బొప్పాయితో లాభాలు.. పండిన బొప్పాయిలో విటమిన్స్ ఎ, బి, సి అలాగే పొటాషియం, బీటా కెరోటిన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది గర్భిణీల ఆరోగ్యానికే కాదు.. వారికి పుట్టబోయే పిల్లల నరాల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. గర్భధారణ సమయంలో మంచి ఇమ్యూనిటీని పెంచి అనేక సమస్యల నుంచి కాపాడతాయి. ఈ పండుని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఉదయాన్నే అలసటగా ఉన్నవారు బొప్పాయి తినడం మంచిది. దీని వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ పెరుగుతుంది. అయితే, బొప్పాయి డాక్టర్ సలహాతో తీసుకుంటే తల్లిపాలు పెరుగుతాయి. ఎలాంటి వాటిని ఎంచుకోవాలి.. మంచిగా పండిన పండుని ఎంచుకోవాలి. ఇది ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. పాడైపోయిన బొప్పాయి తినకపోవడం మంచిది. అయితే, తినే ముందు కచ్చితంగా డాక్టర్‌ని అడిగి తినాలి. అతిగా తీసుకోకూడదు. ఈ పండు తిన్నప్పుడు మీకు అసౌకర్యం, అజీర్ణం లేదా రక్తస్రావం అనిపిస్తే డాక్టర్‌ని సంప్రదించాలి.





# షుగర్ పేషెంట్స్.. సీతాఫలం తినొచ్చా..?



షుగర్ సీతాఫలం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనకు తెలుసు. అయితే, కొంతమందికి సీతాఫలం తినడానికి కొన్ని సందేహాలు ఉంటాయి. మార్కెట్లో సీతాఫలాలు సందడి చేస్తున్నాయి. అమృతంలా ఉండే ఈ పండును ఇష్టపడనివారుండరు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు.. ఎంజాయ్ చేస్తూ తింటూ ఉంటారు. దీని రుచిలోనే కాదు.. పోషకాలూ అద్భుతంగా ఉంటాయి. దీనిలో సి-విటమిన్‌తోపాటు ఎ, బి, కె విటమిన్లూ, ప్రొటీన్లూ, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. సీతాఫలం తింటే..రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇది శరీరానికి చలువ చేయడంతో పాటు రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. ఇందులో ఉండే కాపర్ మనం తీసుకునే ఆహారం త్వరగా జీర్ణమవడంలో సహాయపడుతుంది. అయితే కొంతమంది.. దీని తినడానికి సందేహిస్తూ ఉంటారు. సీతాఫలం గురించి వారికి ఎన్నో అనుమానాలు ఉంటుంటాయి. బరువు పెరుగుతారా..? సీతాఫలం తింటే.. బరువు పెరుగుతారనే సందేహం చాలామందికి ఉంటుంది. అయితే, ఇది అపోహ మాత్రమే అని నిపుణులు అంటున్నారు. సీతాఫలంలో కొవ్వులు, క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావన కలిగేలా చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం ఆహారం తీసుకోకుండా ఉండి క్రమంగా బరువు తగ్గచ్చు. సీతాఫలంలో ఉండే విటమిన్ బి6 కడుపుబ్బరం, అజీర్తి, అల్సర్లు.. వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుంది. పీసీఓఎస్ ఉంటే తినొచ్చా..? పీసీఓఎస్ ఉన్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా అలసట, నీరసం, మూడ్ స్వింగ్స్, చికాకు.. వంటివి సమస్యలు ఎదురవుతాయి. సీతాఫలంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఐరన్ ఈ సమస్యలను దూరం చేస్తుంది. పీసీఓఎస్ ఉన్నవారు సీతాఫలం తింటే.. మంచిదని నిపుణులు అంటున్నారు. ఈ పండులోని ఫైబర్ – గర్భిణుల్లో మలబద్ధకాన్ని తగ్గించడంతో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు – వికారం, వాంతులు.. వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. గుండె సమస్యలు ఉంటే మంచిది కాదా..? శరీరంలో మెగ్నీషియం లోపిస్తే గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి మెగ్నీషియం నిండి ఉన్న సీతాఫలం ఆ సమస్యను నివారిస్తుంది. ఇక ఇందులో ఉండే ఇతర ఖనిజాలు, విటమిన్ 'సి' రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరిచి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. షుగర్ ఉంటే తినకూడదా..? సీతాఫలం చాలా మధురంగా ఉంటుంది. దీంతో, షుగర్ పేషెంట్స్ సీతాఫలం తినడానికి సందేహిస్తూ ఉంటారు. అయితే, సీతా ఫలంలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహ ఉన్న వారు ఎలాంటి భయం లేకుండా సీతా ఫలాన్ని తినవచ్చు. అయితే, మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



# రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతున్నారా..?











అయితే ఈ అనారోగ్యాల ముప్పు తప్పదు జాగ్రత్త..! రాత్రి త్వరగా నిద్రపోయి, తెల్లవారుజామునే నిద్రలేవాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే, మనలో చాలామంది దీనికి రివర్స్ ఫాలో అవుతూ ఉంటారు. ఈ డిజిటల్ యుగంలో.. యువత, కాలేజీ స్టూడెంట్స్ అర్ధరాత్రి వరకు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందేసుకుని కూర్చుంటున్నారు. కొందరు పనిలో పడి.. రాత్రి 12 దాటినా మెలకువగానే ఉంటున్నారు. రాత్రి బాగా పొద్దుపోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా లేవడం వల్ల మన 'జీవ గడియారంలో ఎన్నో మార్పులు జరుగుతాయని నిపుణులు అంటున్నారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్టన్, సర్రే యూనివర్సిటీలు ఇటీవల జరిపిన పరిశీలన ప్రకారం.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారిలో డయాబెటిస్, మానసిక సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు, ఉదర కోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతాయని వెల్లడైంది. ఆయుర్దాయం తగ్గిపోతుంది.. లాన్సెంట్ ఆరోగ్య అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలోని 3757 మందిని ఒక బృందం పరిశీలించింది. 16.7 సంవత్సరాల పరిశోధన తర్వాత, 40 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు నిద్రపోవడానికి ఎక్కువ సమయం తీసుకునేవారి ఆయుర్దాయం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి నిద్ర చాలా ముఖ్యమైన అధ్యయనం స్పష్టం చేసింది. అభిజ్ఞా పనితీరు దెబ్బతింటుంది.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం వల్ల.. జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం వంటి అభిజ్ఞా విధులు దెబ్బతింటాయి. ఇది ఏకాగ్రత, ఉత్పాదకతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం నిద్ర చాలా అవసరం. దీర్ఘకాలిక నిద్రలేమి అభిజ్ఞా పనితీరు, మానసరిక స్థితి, మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. బరువు పెరుగుతారు.. నిద్రవిధారం క్రమరహితంగా ఉంటే.. హార్మోన్ల సమతుల్యతపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆకలి, జీవక్రియలను నియంత్రిస్తాయి. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారికి.. ఊబకాయం, అధిక బరువు ముప్పు పెరుగుతుంది. నిద్ర అస్థిరంగా ఉన్నప్పుడు, లెప్టిన్, గ్రెలిన్ వంటి ఆకలి, సంపూర్ణతను సూచించే హార్మోన్లు అసమతుల్యత చెందుతా యి. దీనివల్ల ఆహారం ఎక్కువగా తింటూ ఉంటారు. కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేసే సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. తద్వారా బరువు పెరుగుతారు. రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది.. దీర్ఘకాలిక నిద్ర లేమి రోగనిరోధక వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శరీరానికి స్థిరంగా తగినంత విశ్రాంతి లేనప్పుడు, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే దాని సామర్థ్యం రాజీపడు తుంది. అవసరమైన రోగనిరోధక కణాలు, ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గిపోతుంది. షుగర్ పెరుగుతుంది.. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజూ 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం మధుమేహం నిర్వహణను గణనీయంగా క్లిష్టతరం చేస్తుంది. నిద్రలేమి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరానికి మరింత సవాలుగా మారుతుంది. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతే.. హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ కారకాలు డయాబెటిస్ ఉన్న వ్యక్తుల్లో బ్లడ షుగర్ లెవల్స్‌ను తగ్గంచడం కష్టం అవుతుంది.



# జుట్టు ఎందుకు రాలుతుంది?






జుట్టు రాలడం నేడు చాలా కామన్ ప్రాబ్లమ్. దీనికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అలాంటి కారణాలు ఏంటి? ఏం చేస్తే సమస్య జుట్టు రాలడం తగ్గుతుందో తెలుసుకోండి. చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకూ జుట్టు రాడం అనేది చాలా కామన్ ప్రాబ్లమ్. దీనిని తగ్గించాలంటే ముందుగా నూనె రాయాలని చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు కానీ, అది ఒక్కటే సొల్యూషన్ కాదు. నూనె రాస్తే జుట్టు తేమగా మారుతుంది. దీంతో పాటు పోషక లోపం వల్ల కూడా జుట్టు ఊడుతుంది. మన బాడీలోని పోషకలోపం మన జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, జుట్టు రాలడం సమస్య అయితే నూనె కొనే ముందు కొన్ని విషయాలు తెలుసుకోండి. జుట్టుకి నూనె రాయకపోవడం వల్లే సమస్య కాదు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. మనకి ఉన్న హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. పౌష్టికాహారం తీసుకోకపోతే జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. కేవలం అన్నం తింటే సరిపోదు. శరీరానికి పోషకాలు అవసరం. ప్రోటీన్స్ తీసుకోవాలి. అదే విధంగా, కుటుంబం వారసత్వం జుట్టుపై ఎఫెక్ట్ వస్తుంది. బట్టతల వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. మీ ఇంట్లో ఎవరికైనా సమస్య ఉంటే ఈ సమస్య ఉంటుంది. బాడీలోని హార్మోన్ల మార్పులు జుట్టు రాలడానికి కూడా కారణాలు. థైరాయిడ్, అలోపేసి యా, ఆటో ఇమ్యూన్ సమస్యలు కూడా జుట్టు రాలడానికి కారణాలు. వీటితో పాటు.. ఒత్తిడి, నిద్రలేమి, ఏవైనా సమస్యలకి మందులు వాడడం, ఏదైనా ట్రీట్‌మెంట్ తీసుకోవడం, వృద్ధాప్యం, బరువు తగ్గడం, పొల్యూషన్ వంటి కారణాలు కూడా జుట్టు రాలడానికి కారణాలు.

ఐరన్ లానే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవడం చాలా ముఖ్యం. మన జుట్టు కెరాటిన్ ప్రోటీన్‌తో తయారవుతుంది. అందువల్ల, మన శరీరంలో ప్రోటీన్ లేకపోవడం జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది జుట్టు పల్చబడడం, జుట్టు రాలడానికి కారణమవుతుంది. కాబట్టి, పుష్కలంగా ప్రోటీన్ ఫుడ్ తీసుకోండి. ఏం తినాలంటే..ముందుగా చెప్పినట్లు పోషకాల లోపం కారణంగా జుట్టు రాలుతుంది. దీనిని తగ్గించేందుకు ఐరన్ లోపమే కారణం. శరీరంలో హిమోగ్లోబిన్ మనకు మంచి మొత్తంలో ఐరన్ అవసరం. రక్తస్థాయిలు సరిగ్గా ఉన్నప్పుడే యాక్సిడెంట్స్ శరీర కణాలకు చేరుతాయి. వెంట్రుకలకి ఆక్సిజన్ సరిగ్గా అందినప్పుడే జుట్టు కుదుళ్ళు బలంగా అవుతాయి. కాబట్టి ఐరన్ ఫుడ్స్ తీసుకోవాలి.

పోషకాలు.. ప్రోటీన్, ఐరన్‌తో పాటు బయోటిన్ కూడా తీసుకోవాలి. దీనికోసం చాలా మంది బయోటిన్ గమ్మీస్ తీసుకుంటున్నారు. జుట్టు ఆరోగ్యంలో బయోటిన్ చిన్న పాత్రే పోషిస్తుంది. దీని లోపం పెద్దగా ఎఫెక్ట్ చూపించదు. అదే విధంగా, విటమిన్ డి లోపం, జింక్ లోపం, శరీరంలో విటమిన్ ఎ అధికంగా ఉండడం వల్ల జుట్టు రాలిపోతుంది. అదే విధంగా విటమిన్ ఇ లోపం, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లోపం, విటమిన్ సి లోపం, అలాగే విటమిన్ బి3 లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కాబట్టి ఈ పోషకాలన్నీ శరీరంలో సరిగ్గా ఉండేలా చూడాలి. అయినా తగ్గకపోతే.. చుండ్రు కారణంగా జుట్టు రాలుతుంది. కాబట్టి, ఈ సమస్యని తగ్గించుకోవాలి. అయినా సమస్య తగ్గకపోతే ముందుగా డాక్టర్‌ని కలిసి సలహాలు, సూచనలు తీసుకోవాలి. వీటివల్ల సమస్య పరిష్కారమవుతుంది.





# ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారుచేసుకోండి..!





చలికాలంలో పెదవులు పొడిబారడం సహజం. లే చలికాలం.. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పెదవులు పొడిగా అయిపోవడం, పగలడం.. వంటివి జరుగుతూ ఉంటాయి. పెదవులకు తేమనందించడానికి, మృదువుగా ఉంచుకోవడానికి లిప్‌బామ్ అప్లై చేసుకుంటూ ఉంటాం. మరి వాటిలోని రసాయనాలు నోటిలోకి వెళితే ప్రమాదం. అయితే వాటిని ఇంట్లోనే చేసుకునే లిప్‌బామ్‌లతో మృదువుగా, తాజాగా మార్చేసుకోవచ్చు.


దానిమ్మగింజలతో... మూడు పెద్ద చెంచాల దానిమ్మ గింజల రసానికి రెండు చెంచాల కొబ్బరి నూనె కలపాలి. దీన్ని గిన్నెలోకి తీసుకుని ఆరేడు నిమిషాలు చిన్న మంటపై వేడి చేయాలి. కాస్త దగ్గరపడింది అనిపించాక పాత్రలోకి తీసుకొని చల్లార్చాలి. దీన్ని లిప్‌బామ్‌లా వాడుకోవచ్చు. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి స్టోర్ చేసుకోవచ్చు. పెద్ద చెంచా పెట్రోలియం జెల్లీని చిన్న గాజుపాత్రలోకి తీసుకోవాలి. దానికి రెండు చెంచాల బీట్‌రూట్ పొడిని కలపాలి. ఒక పాత్రలో బాగా మరిగిన వేడి నీళ్లను తీసుకొని దాంట్లో ఈ పాత్రను ఉంచి, మొత్తం కలిసేదాకా కలపాలి. తర్వాత దాన్ని ఏదైనా చిన్నపాత్రలోకి తీసుకొని ఆరనిస్తే గట్టిపడుతుంది. ఇది పెదాలకు తేమతోపాటు సహజ రంగునీ అందిస్తుంది. దీన్ని ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోవచ్చు.





కోకో పౌడర్... రెండు టీస్పూన్ల పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడిచేయాలి. దీనికి చెంచా కోకో పౌడర్ కలిపి కొన్ని సెకన్లు చెంచాతో తిప్పాలి. పొడి డబ్బాలోకి తీసి చల్లారనిచ్చి ఫ్రిజ్‌లో ఉంచి వాడుకోవచ్చు. కోకోపౌడర్‌లో పెదవులను సంరక్షించే సహజ గుణాలున్నాయి. ఇది పెదవులు నల్లగా మారకుండా చూసుకుంటుంది.

రోజా రేకలు... టీస్పూన్ పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో కొన్ని సెకన్లు వేడిచేసి, అందులో రోజా రేకల చూర్ణం వేసి కలపాలి. నిమిషం తర్వాత దింపేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడే ఏదైనా పాత్రలోకి తీసుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి స్టోర్ చేసుకోవచ్చు. పెద్ద చెంచా పెట్రోలియం జెల్లీని చిన్న గాజుపాత్రలోకి తీసుకోవాలి. దానికి రెండు చెంచాల బీట్‌రూట్ పొడిని కలపాలి. ఒక పాత్రలో బాగా మరిగిన వేడి నీళ్లను తీసుకొని దాంట్లో ఈ పాత్రను ఉంచి, మొత్తం కలిసేదాకా కలపాలి.గులాబీలోని గుణాలు పెదాలకు పోషణను అందించి మంచి రంగును అందిస్తాయి.








షియా బటర్.. టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. టీస్పూన్ పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో కొన్ని సెకన్లు వేడిచేసి, అందులో రోజా రేకల చూర్ణం వేసి కలపాలి. నిమిషం తర్వాత దింపేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడే ఏదైనా పాత్రలోకి తీసుకోవాలి.తర్వాత దాన్ని కిందకి దింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి...చల్లారనిస్తే సరి. నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది.

# డబ్బింగ్ షురూ



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రస్తుతం ప్రొడక్షన్ పనుల్లో ఉంది. డబ్బింగ్ పనులకు శుభ ముహూర్తం కుదిరింది. తాజాగా డబ్బింగ్ కార్య క్రమాలు ఆరంభమయ్యాయి. పవన్ కళ్యాణ్ త్వరలో డబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ విషయాన్నీ మేకర్స్ వెల్లడించారు. గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి ఎక్కడా రాజీ పడకుండా ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' గీతం శ్రోతలను ఉర్రూతలూగించింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్లను త్వరలోనే నిర్మాతలు వెల్లడించనున్నారు. హరీశ్ తనదైన శైలిలో రాసిన పవర్‌ఫుల్ డైలాగ్స్‌కు పవన్ డబ్బింగ్ చెప్పనుండటంతో అభిమానుల్లో ఆసక్తి రెట్టింపైంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు డబ్బింగ్ పనులు కూడా మొదలుకావడంతో సినిమాను వేగంగా పూర్తిచేసి, విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 20 ఏళ్లు పూర్తి...







ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన 'హ్యాపీ' చిత్రం విడుదలై నేటితో 20 ఏళ్లు పూర్తయింది. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలో అత్యంత సంతోషాన్నిచ్చిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహనటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అద్భుతమైన సంగీతంతో సినిమాకు ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజాను, ఇతర సాంకేతిక నిపుణులను ఆయన ప్రశంసించారు. అలాగే, ఈ చిత్రాన్ని నిర్మించిన తన తండ్రి అల్లు అరవింద్‌కు, గీతా ఆర్ట్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎ.కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ అప్పట్లో మంచి విజయాన్ని సాధించింది. తెలుగులోనే కాకుండా మలయాళంలో కూడా 'హ్యాపీ' ఘన విజయం సాధించి, అక్కడ అల్లు అర్జున్‌కు బలమైన అభిమానగణాన్ని సంపాదించిపెట్టింది.

# ఎక్సలెన్స్ అవార్డు



మంచు మోహన్ బాబుకి అరుదైన గౌరవం దక్కింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక గవర్నర్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్‌ను లెజెండరీ యాక్టర్ డా. ఎం.మోహన్ బాబు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోల్‌కత్తాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారం దక్కింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఈ అవార్డును విశిష్ట అతిథుల మధ్య ప్రదానం చేశారు. తర్వాత సాంప్రదాయ ఎట్ హోమ్ రిసెప్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్‌బాబు కుమారుడు, మా అధ్యక్షుడు విష్ణు మంచు, మా కోశాధికారి శివ బాలాజీ సందడి చేశారు. ప్రస్తుతం భారతదేశం అంతటా తెలుగు సినిమా హవా నడుస్తోంది. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక తెలుగు నటుడికి ఇటువంటి గౌరవాన్ని ప్రదానం చేయడం ఓ ప్రత్యేకతను చాటుకున్నట్లు అయింది. కళకు, కళాకారులకు హద్దులు ఉండవని, భాషా సరిహద్దులు ఉండవని, అంతా ఒక్కటే అనే గణతంత్ర దినోత్సవ సారాంశాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. మోహన్ బాబు ఈ అవార్డుని అందుకోవడంతో టాలీవుడ్ సెలెబ్రిటీలు, ఆయన అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు.మోహన్ బాబు దాదాపు 50 సంవత్సరాలకు పైగా తెలుగు సినీ పరిశ్రమలో విలన్, హీరో, తండ్రి పాత్రల్లో అదరగొట్టారు. 'కలెక్షన్ కింగ్'గా ప్రసిద్ధి చెందిన ఆయన, అనేక సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. తన సొంత బ్యానర్ పై ఎన్నో చిత్రాలను నిర్మించారు. సినిమాలతో పాటు సామాజిక సేవల్లో కూడా ముందుండి... పేద విద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఎంతో మందికి సహాయం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ అవార్డు దక్కడం తెలుగు సినీ పరిశ్రమకు, సామాజిక సేవకులకు గర్వకారణంగా నిలిచింది.

# ఫుల్ క్లారిటీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ హీరో-హీరోయిన్లుగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' పార్ట్-1 పాన్-ఇండియా స్థాయిలో భారీ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? లేదా? అనే అనుమానాలు ప్రేక్షకులల్లో పెరుగుతున్న వేళ... నిర్మాత మిక్కిలినేని సుధాకర్ స్పష్టమైన అప్‌డేట్ ఇచ్చారు.

ఒక ప్రైవేట్ ఈవెంట్‌లో సుధాకర్ మాట్లాడుతూ... "దేవర 2 షూటింగ్ ఈ ఏడాది మే నెలలో ప్రారంభమవుతుంది. అలాగే ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేస్తాం" అంటూ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో సంతోషాన్ని నింపాయి. గత కొన్ని నెలలుగా 'దేవర 2'పై ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో, సీక్వెల్ రద్దు అవుతుందేమో అనే డౌట్స్ నెలకొన్నాయి. కానీ ఇప్పుడు నిర్మాత చేసిన ప్రకటనతో అనుమానాలు తొలగిపోయాయి.

కొరటాల శివ,ఎన్టీఆర్ కాంబినేషన్ ఇప్పటికే 'జనతా గ్యారేజ్', 'దేవర'తో బ్యాక్-టు-బ్యాక్ సూపర్ హిట్స్ ఇచ్చింది. ఇప్పుడు 'దేవర 2'తో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు జోష్‌లో ఉన్నారు."దేవర 2 కోసం వెయిట్ చేస్తున్నాం", "హ్యాట్రిక్ హిట్ ఖచ్చితం" అంటూ పోస్టులు పెడుతున్నారు.



# లెజెండరీ జర్నీ

పంజాబ్ నుంచి ముంబైకు వచ్చి, ఎలాంటి సినీ నేపథ్యం లేకుండానే స్టార్‌డమ్ సాధించిన నటుడు ధర్మేంద్ర. 1960ల్లో తన సినీ ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఆయన 'షోలే, ధరమ్‌వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించారు. మూడొందలకు పైగా చిత్రాల్లో నటించారు. హీరో అంటే కండలు తిరిగిన దేహంతో ఉండాలనే ట్రెండ్‌కు ఆయనే ఆద్యుడు. ఎంపీగా ప్రజా సేవలోనూ పాలుపంచుకున్నారు. ధర్మేంద్రకు పద్మ విభూషణ్ పురస్కారం దక్కడం పట్ల ఆయన సతీమణి హేమమాలిని హర్షం వ్యక్తం చేశారు.1973 ఆయన కెరీర్‌లో అత్యంత లక్కీ ఇయర్‌గా నిలిచింది ఒక్క ఏడాదిలోనే ఎనిమిది బ్లాక్‌బస్టర్లు అందుకున్నారు. 1987లో వరుసగా ఏడు సూపర్ హిట్స్ సాధించి అరుదైన రికార్డులు నెలకొల్పారు. ఒకే ఏడాది తొమ్మిది హిట్ సినిమాల్లో నటించిన ఘనత కూడా ఆయన ఖాతాలోనే ఉంది. అప్పట్లో మూడు, నాలుగు షిఫ్టుల్లో పనిచేస్తూ నిరంతరం సినిమాల్లో బిజీగా ఉండేవారు. తొలుత రొమాంటిక్ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ధర్మేంద్ర, 1970 తర్వాత యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 'షోలే' తర్వాత ఆయన స్టార్ స్టేటస్ మరింత పెరిగింది. డూప్ లేకుండా స్టంట్స్ చేయడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనను అభిమానులు 'హీ మ్యాన్', 'యాక్షన్ కింగ్' అని పిలిచేవారు. అయితే.. ఇటీవల ధర్మేంద్ర జీవిత కథను ఆధారంగా బయోపిక్ తెరకెక్కించాలనే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆయన "నా పాత్రకు సమానంగా నటించగల నటుడు ఇప్పటివరకు కనిపించలేదు" అని వినయంగా వాటిని తిరస్కరించారు.




# ఆ ఫీలింగ్ రాదు

తరుణ్ భాస్కర్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈషా రెబ్బా మీడియాతో ముచ్చటించారు.

'ఇది రీమేక్. ఇలాంటి సినిమా నాకు రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమా ఒరిజినల్ నాకు చాలా ఇష్టం. అందులో హీరోయిన్ క్యారెక్టర్ నాకు చాలా నచ్చింది. ఇది అందరూ యూనివర్సల్‌గా కనెక్ట్ అయ్యే స్టోరీ. మన తెలుగు నేటివిటికి తగ్గట్టు కథలో, పాత్రల్లో చాలా మార్పులు చేశారు. ఇందులో ఉండే ఎమోషన్స్ అందరు కూడా కనెక్ట్ అయ్యేలాగా ఉంటాయి. సినిమా చూస్తున్నప్పుడు రీమేక్ అనే ఫీలింగ్ రాదు. ఇందులో అన్ని క్యారెక్టర్స్‌కి ఆడియన్స్ రిలేట్ అవుతారు. నాకు శాంతి క్యారెక్టర్ చేయడం చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాను. కెరీర్‌లో ఒక్కసారైనా ఇలాంటి పాత్ర వస్తే చేయాలని అనుకునేదాన్ని. ఈ సినిమాకి హండ్రెడ్ పెర్సెంట్ ఎఫర్ట్ పెట్టాను. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇందులో మెయిన్ కాన్ఫ్లిక్ట్‌ని చాలా ఫన్నీగా అలాగే ఎంటర్టైనింగ్‌గా చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా మెసేజ్ ఇచ్చినట్లుగా ఉండదు. తరుణ్ భాస్కర్ గారితో వర్క్ చేయడం చాలా హ్యాపీ.



# చారిత్రక నవల





యూత్ ఐకాన్‌గా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు విజయ్ దేవరకొండ కెరీర్ ప్రస్తుతం ఒడిదుడుకు మధ్య సాగుతోంది. 'పెళ్లి చూపులు'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, 'గీత గోవిందం'తో కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్న విజయ్, తన సహజమైన నటనతో పాటు యూత్‌ను ఆకట్టుకునే ఇమేజ్‌ను తెచ్చుకున్నాడు. అయితే ఇటీవల కాలంలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించకపోవడం అభిమానుల్లో కొంత నిరాశను కలిగిస్తోంది. అయినప్పటికీ, విజయ్ మాత్రం కొత్త కథలు, విభిన్న నేపథ్యాలతో సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లో పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ 14వ సినిమాగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ట్యాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రాహుల్ సాంకృత్యాయన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విజయ్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని పవర్‌ఫుల్ అవతారంలో చూపించి, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసింది. అంతేకాదు, 'మమ్మీ' ఫేమ్ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లో ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడి కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి పెరిగింది.

ఈ మూవీకి ' రణబాలి ' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ప్రకటించిన మేకర్స్ అందుకు సంబంధించి అదిరిపోయే గ్లింప్స్‌ని వదిలి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు.

ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది ప్రముఖ రచయిత బండి నారాయణస్వామి రచించిన రాయలసీమ చారిత్రక నవల 'శప్తభూమి' ఆధారంగా తెరకెక్కుతున్నట్లు వినిపిస్తోంది. 2017లో ప్రచురితమైన 'శప్తభూమి' నవల, 18వ శతాబ్దంలో రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో జరిగిన సామాజిక, రాజకీయ పరిణామాలను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించింది.

ఆ కాలంలో అధికారంలో ఉన్న హండే రాజుల పాలన, పాలెగాళ్ల దౌర్జన్యాలు, దళిత బహుజన వర్గాల జీవన పోరాటాలు, సామాజిక అంతరాలు ఈ నవలలో ప్రధానంగా ప్రతిఫలిస్తాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.